Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక: 106 | హైదరాబాద్ | శుక్రవారం | 29 -12 - 2023 | పేజీలు: 8 | రూ.4/-






## నరేంద్ర మోడీ మెడిసిన్‌కు ఎక్స్‌పైరీ డేట్ అయిపోయింది!

- డబుల్ ఇంజన్ అంటే ఆదానీ, ప్రధానిలే
- లోక్ సభలో రాహుల్ గాంధి ప్రశ్నించగానే ఆదాని ఇంజన్ షెడ్‌కు పోయింది
- రాహుల్ గాంధీ భారత్ న్యాయ్ యాత్రతో ప్రధాని ఇంజన్ కూడా పని చేయదు
- నాగ్‌పూర్ కాంగ్రెస్ ఆవిర్భావ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ప్రతి మందుకు ఒక ఎక్సపయిరీ డేట్ ఉంటుంది. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనే మెడిసిన్‌కు ఎక్సపయిరీ డేట్ అయిపోయిందని, రాబోయే రోజుల్లో మోడీ మెడిసిన్ ఈ దేశంలో పని చేయదని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం నాగ్‌పూర్‌లో నిర్వహి ంచిన కాంగ్రెస్ 139వ ఆవిర్భావ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగి ంచారు. మోడీ ఎప్పుడూ చప్పన్ ఇంచ్ ఛాతీ అని గొప్పలు చెప్పుకు ంటారు, కానీ, ఆయన నేతృత్వంలో నడుస్తున్న లోకసభలోనే ఒక సామాన్యుడు ప్రవేశించి హంగామా చేస్తుంటే ఏమీ చేయలేకపోయారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మోడీ జీ మీరు ఒక సామాన్య వ్యక్తి ని పార్లమెంట్ లో రాకుండా ఆపలేకపోయారు, రేపు ఎర్రకోట మీద కూడా కాంగ్రెస్ జెండా ఎగరకుండా ఆపడం కూడా మీతరం కాదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

### డబుల్ ఇంజన్ సర్కార్ అంటే అదానీ, ప్రధాని

డబుల్ ఇంజన్ సర్కార్ అంటే అదానీ, ప్రధాని తప్ప మరేంకాదని సిఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఒక్కసారి లోక్‌సభలో ప్రశ్నించగానే అదానీ ఇంజన్ ఆగిపోయిందని, రిపేర్ కోసం షెడ్‌కు పోయిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఈ సారి మణిపూర్ నుంచి ముంబై వరకు చేపడుతున్న భారత్ న్యాయ్ యాత్రతో ప్రధాని ఇంజన్ కూడా పని చేయదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ చేపట్టే భారత్ న్యాయ్ యాత్రతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దాదాపు 150 రోజులపాటు 4 వేల కిలోమీటర్ల మేర చేసిన భారత్ జోడో యాత్రతో మొదట కర్ణాటకలో తర్వాత తెలంగాణలో అధికారంలోకి వచ్చామన్నారు. ఇప్పుడు రాహుల్ యాత్ర మహారాష్ట్రలోకి వస్తుందని, ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రాబోయే 100 రోజులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, శ్రేణులకు చాలా కీలకమని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ 100 రోజులు దేశం కోసం, కాంగ్రెస్ పార్టీ కోసం కేటాయించి కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకువచ్చేందుకు కష్టపడాలని రేవంత్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావులతో పాటు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపి డాక్టర్ మల్లు రవి,టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్, టిపిసిసి జనరల్ సెక్రటరీ భూపతి రెడ్డి, టిపిసిసి కార్యవర్గ సభ్యులు మద్దుల సోమేశ్వర్ రెడ్డి, టిపిసిసి కిసాన్ సెల్ ప్రెసిడెంట్ అన్వేష్ రెడ్డి, టిపిసిసి కోఆర్డినేటర్ సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

### సేవాదళ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. దీంతో పాటుగా ఏఐసిసి సేవాదళ్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గాంధీభవన్ లో సేవాదళ్ కార్యక్రమాలను జరిపారు. ఈ క్రమంలో గాంధీభవన్ నుంచి సెక్రటేరియట్ మీదుగా నెక్లస్ రోడ్ ఇందిరా గాంధీ విగ్రహం వరకు పిసిసి సేవాదళ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టింది. ఈ సేవాదళ్ ర్యాలీని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్స్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి, మాజీ మంత్రి మండువా వెంకటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు.

## హజ్ కార్యాచరణను ప్రకటించిన కేంద్ర హజ్ కమిటీ

- జనవరి మూడోవారంలో హజ్ పిలిగ్రీమ్స్ ఎంపిక



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** హజ్ 2024 కార్యాచరణను కేంద్ర హజ్ కమిటీ ప్రకటించింది. ఇప్పటికే హజ్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన విషయం విదితమే. జనవరి 15 వరకు హజ్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. స్వీకరించిన దరఖాస్తులను స్క్రూటినీ చేసి జనవరి మూడో వారంలో డ్రా ద్వారా హజ్ పిలిగ్రీమ్స్‌ను ఎంపిక చేస్తారు. ఎంపికైన హజ్ పలిగ్రీమ్స్ వారం రోజుల్లో తొలి విడుత హజ్ రుసుము చెల్లించాల్సి ఉంటుందని హజ్ కమిటి తెలిపింది. ఆ తర్వాత ఫిబ్రవరి 10వ తేదీ లోగా ఎంపికైన హజ్ పిలిగ్రీమ్స్ తమ పాస్‌పోర్టులను సమర్పించాల్సి ఉంటుందని రాష్ట్ర హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ అధికారి బి.షఫిఉల్లా తెలిపారు. ఏప్రిల్ నెలలో హజ్ పిలిగ్రీమ్స్ శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మే 5వ తేదీ నుండి హజ్ యాత్ర ప్రారంభమవుతుంది. జూన్ 10న హజ్ యాత్రికుల చివరి విమానం హైదరాబాద్ నుండి బయలు దేరనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం హజ్ యాత్రకు పూర్తి ఏర్పాట్లు చేయాలని కేంద్ర హజ్ కమిటీ ఆదేశించింది.

## అస్సాం సిఎంపై అసదుద్దీన్ ఆగ్రహం



**తెలంగాణవీణ/హైదరాబాద్ :** శూద్రుని పని అగ్రవర్ణాలకు సేవ చేయడమేనని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ఎక్స్‌వేదికగా చేసిన ట్వీట్‌పై ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పోస్టు వివాదానికి దారి తీయడం, నెటిజన్ల నుండి విమర్శలకు గురికావడంతో ఆ పోస్టును ఆ తర్వాత తొలగించారు. అస్సాం ముఖ్యమంత్రి సమాజంపై తన దృష్టి ఎలాంటిదో బహిర్గతం చేశారని ఓవైసి విమర్శించారు.రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ప్రతి పౌరుడిని సమానంగా చూస్తామని ప్రమాణం చేసి వ్యవసాయం, ఆవు పెంపకం, వాణిజ్యం వైశ్యుల సహజ విధు లని, బ్రహ్మణులు, వైశ్యులకు సేవ చేయడం శూద్రుల సహజ విధి వ్యవసాయం, ఆవు పెంపకం, వాణిజ్యం వైశ్యుల సహజ విధులు. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులకు సేవ చేయడం శూద్రుల సహజ విధి అని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ పేర్కొనడం దురదృష్టకరమని ఓవైసి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అస్సాం ము స్లింలు ఎదుర్కొంటున్న దురదృష్టకర క్రూరత్వానికి ఇది ప్రతిబిం బిస్తుం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందుత్వ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, న్యాయానికి ఇది విరుద్ధమని ఓవైసి పేర్కొన్నారు.

# పేదలకు న్యాయ్ పథకం: ఖర్గే



**తెలంగాణవీణ/న్యూఢిల్లీ:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలో ప్రతిపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పేదలకు న్యాయ్(అందరికీ కనీస వేతనం) పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు. బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ అవిశ్రాంతంగా పనిచేసిన విప్లవ భూమిగా నాగపూర్‌ను ఆయన అభివర్ణించారు. దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం అంతమైపోతుందని ఆయన హెచ్చరించారు. ప్రధాని మోడీ సామాజిక న్యాయానికి, సమానత్వానికి బద్ధ విరోధిగా ఆయన పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ముప్పునెదుర్కంటోందని, ద్రవ్యోల్బణం ఆకాశాన్ని తాకిందని, నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని ఆయన అన్నారు. వెనుకబడిన తరగతులకు ఉద్యోగాలు ఇవ్వాలన్న కారణంతో దాదాపు 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగ కాళీలను కేంద్రం భర్తీ చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే మహిళలతోసహా పేదవారందరికీ న్యాయ్ పథకాన్ని అమలు చేస్తామని, ఈ పథకం కింద ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ. 6,000 అందచేస్తామని ఆయన తెలిపారు. మహిళలపై అత్యాచారాలు జరిగిన మణిపూర్ రాష్ట్రాన్ని మాత్రం మోడీ సందర్శించలేదని, కాని వజ్రాలను నగిషీ పెట్టే భవనాన్ని ప్రారంభించడానికి మాత్రం సూరత్ వెళ్లారని ఆయన విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలకు హాజరుకాని ప్రధాని మోడీ పార్లమెంట్‌ను గౌరవించరని కూడా ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఛాంబర్‌లోకి దూకింన ఇద్దరు చొరబాటుదారులకు అనుమతి పత్రంపై సంతకం చేసిన బిజెపి ఎంపీని కాపాడేందుకే 146 మంది ప్రతిపక్ష ఎంపీలను పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేశారని ఆయన ఆరోపించారు. ఇండియా కూటమిని చీర్చడానికి బిజెపి ప్రయత్నిస్తోందని, తామంతా సమైక్యంగా ఉంటే బిజెపికి పుట్టగతులు ఉండవని ఖర్గే అన్నారు. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపడేందుకు ప్రజలు ఇండియా కూటమిని బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పక్కనపడేసి దేవుడిని ముఖ్యాంశంగా చేయడానికి బిజెపి ప్రయత్నిస్తోందని అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. కర్నాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస గెలుపు పార్టీకి నైతిక మనోధైర్యాన్ని కల్పించాయని, ఇతర రాష్ట్రాలలో ఎదురైన ఓటములను చూసి కార్యకర్తలు కలత చెందాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు.

## భాగ్యలక్ష్మి ఆలయంలో అమిత్ షా పూజలు



**తెలంగాణవీణ/హైదరాబాద్:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా గురువారం లోక్‌సభ ఎన్నికల సన్నాహక

వివరాలు 2లో

## ఆర్టీసి సిబ్బందిపై దాడులకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం!

- దాడులను ఉపేక్షించబోం - టీఎస్ ఆర్టీసి ఎండి సజ్జనార్ హెచ్చరిక



**తెలంగాణవీణ/హైదరాబాద్:** ఆర్టీసి సిబ్బందిపై దాడులకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని, దాడులను ఉపేక్షించబోమని టిఎస్ ఆర్టీసి ఎండి సజ్జనార్ హెచ్చరించారు. టిఎస్ఆర్టీసి సంస్థకు సిబ్బంది వెన్నెముక అని, వారు అనునిత్యం నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ప్రతి రోజు లక్షలాది ప్రయాణికులను క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతున్నారని, సిబ్బంది కృషి వల్లనే సంస్థ మనుగడ సాధ్యమని ట్విట్టర్ వేదికగా ఆయన తెలిపారు. ఆర్టీసి సిబ్బందిపై దాడులకు పాల్పడడం, దూషించడం, దాడులు చేయడంపై ఆయన హెచ్చరికలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలకు టిఎస్ ఆర్టీసి యాజమాన్యం ఏమాత్రం సహించదన్నారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ సిబ్బందికి సహకరించి క్షేమంగా వారిని గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎండి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సహకరించాలని ఆయన ట్విట్టర్ వేదికగా సూచించారు. కొత్తగూడెంలో బస్సు డ్రైవర్‌పై ఆటో డ్రైవర్లు దాడి చేయడం, భద్రాచలంలో మహిళా కండక్టర్‌ను ప్రయాణికులు దూషించిన ఘటనల నేపథ్యంలో ఎండి సజ్జనార్ సీరియస్ అయ్యారు.

## రాష్ట్ర సంపదను ప్రజలకు అంకితం చేస్తాం



- మాది ప్రజల ప్రభుత్వం... ఇందిరమ్మ రాజ్యం తెస్తాం!
- అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం!!
- అబ్దుల్లాపూర్‌మెట్‌లో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2లో

### ప్రజాపాలన కార్యక్రమాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ వీణ/మందమర్రి:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ సబావత్ మోతిలాల్, డివైఎస్ఓ, పట్టణ మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, మందమర్రి సిఐ జి మహేందర్ రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అధికారి, ప్రజాపాలన మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి శ్రీకాంత్, సెక్టోరియల్ ఇరిగేషన్ ఏఈ సునీత లు కోరారు. ప్రజా పాలన ఐదు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురువారం పట్టణంలోని అన్ని వార్డులలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు పలు వార్డులలో పర్యటించి, ఏర్పాటుచేసిన ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకొను విధానం, కావాల్సిన పత్రాలు, మిగిలిన విషయాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి గురువారం మొదలు 8 రోజుల పాటు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటలు నుండి సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీ లైనటువంటి మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రజలు తమకున్న ఇబ్బందులు ఇతర సమస్యలపై సైతం దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేయవచ్చునన్నారు. ప్రజలందరూ తమ వార్డులో ఏర్పాటు చేసిన సమీప దరఖాస్తు కేంద్రాలలో తమ దరఖాస్తులను అందజేయాలని, దరఖాస్తు పత్రాలు సైతం మున్సిపల్ సిబ్బంది అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, పోలీస్, మెప్మా, ఆరోగ్య సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

### ఏఐటీయూసీని గెలిపించిన

# కార్మిక వర్గానికి విప్లవ జేజేలు




**తెలంగాణ వీణ/మందమర్రి:** సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో యావత్ సింగరేణి కార్మికులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆదరించి, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంగా, అదేవిధంగా ఏరియాలో సైతం గెలిపించిన కార్మిక వర్గానికి విప్లవ జేజేలు తెలుపుతున్నామని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో భాగంగా నిన్నటి వరకు సంఘాలుగా ఎవరి ప్రచారం వారు చేసుకున్నామని, ఇప్పటినుండి కలిసికట్టుగా కార్మిక హక్కులను కాపాడటం కోసం, కార్మిక వర్గం కోసం, ఐక్యంగా పనిచేయాలని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులు, ముఖ్యంగా యువ కార్మికులు పోరాడే యూనియన్ అయినటువంటి ఏఐటీయూసీ కి అవకాశం ఇచ్చి, గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సింగరేణిలో, ఏరియాలో ఏఐటీయూసీ గెలిచిన సందర్భంగా ఏరియాలోని అన్ని గనులు, విభాగాలపై గురువారం ఉదయం ఏఐటీయూసీ శ్రేణులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి, ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ, బ్రాంచ్ కార్యదర్శులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, ఏ ఆంజనేయులు, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, నాయకులు కంది శ్రీనివాస్, టి తిరుపతి, ఎండి వలి, సత్యనారాయణ, ఫిట్ కార్యదర్శులు మర్రి కుమార్, దేవసాని సాంబయ్య, యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆరు గ్యారంటీలను ప్రజలందరూ

### సద్వినియోగ పరుచుకోవాలి

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**తెలంగాణ వీణ/ఉప్పల్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన' 6 గ్యారంటీలను ప్రజలందరూ వినియోగించుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ డివిజన్ సత్యా నగర్ కమ్యూనిటీ హాల్, న్యూ స్వరూప్ నగర్, భరత్ నగర్ లో ప్రజాపాలన దరఖాస్తులను ప్రజలకు జోనల్ కమీషనర్ పంకజ తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నుంచి జనవరి 6 వరకు వార్డుల్లో ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించనున్నారని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్,బిఆర్ఎస్ అరటికాయల భాస్కర్, సుక్క కిరణ్ కుమార్,అన్య బాలకృష్ణ, నిరంజన్ చారి నాయకులు,అధికారులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన 6 గ్యారంటీలో అమలు పథకాలు కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్ కుమార్



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ఆదేశాల మేరకు గురువారం ప్రజా పాలన కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ 21వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ ఫురా?న్ లోని ఎస్సీ లోతుకుంట కమ్యూనిటీ హాల్ లో ప్రారంభించారు ఈ కార్యక్రమం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేశారు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ 21వ డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొరంటాల రాజు సీరియర్ నాయకులు మారేడు నర్సయ్య కుసుమ ఉమేష్ బొట్ల సదానందం ఎండి అఫ్జల్ ఎండి ఖలీల్ ఎండి బాబా కొమ్ముల ప్రదీప్ కుమార్ సందరిగిరి శ్రీనివాస్ మహమ్మద్ అమీర్ పాషా (చోటు) గోల్కొండ వెంకటేశ్వర్లు కోమాకుల కుమార్ ఈదునూరి అజయ్ రెడ్డి మల్ల స్వామి షేక్ ఫరీదా ఎండి బాబా డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారెంటీ అమలు పథకాలు కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్




**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీల అమలు పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ -మురళీధర్ రావు ఆధ్వర్యంలో గురువారం 20వ డివిజన్ కాశీబుగ్గ తిలక్ రోడ్డులోని బి.యన్ రావు కాలనీ కమిటీ హాల్ లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ మొదలుపెట్టడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ గుండె నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమం జనవరి 6వ తేదీ వరకు ఇదేవిధంగా కొనసాగుతుందని కార్పొరేటర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆర్పీలు అధికారులు డివిజన్ నాయకులు కల్లపెల్లి రామకృష్ణ, దేవునూరి రవి సినియర్ నాయకులు బాలరాజు ఎండి అజాద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర చందనం తరలిస్తున్న వాహనం పట్టివేత

**తెలంగాణ వీణ/మేడ్చల్:** పుష్ప సినిమా తరహాలో ఎంతో చాకచక్యంగా ఎర్ర చందనాన్ని స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను మేడ్చల్ ఎస్ఒటి పోలీసులు పట్టుకున్నారు. ఒక డిసిఎంలో ఎర్ర చందనం దుంగలను ఉంచి, అవి కనిపించకుండా వాటిపై కొబ్బరి బొండాలు నింపి, తరలిస్తున్న వాహనాన్ని చూసిన పోలీసులు అవాక్కయ్యారు. వివరాల్లోకి వెళ్తే%ూ% మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు వద్ద డిసిఎం వ్యాన్‌లో 50 లక్షల విలువ చేసే ఎర్ర చందనం దుంగలను ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు నుండి నాగాపూర్‌కు తరలిస్తున్నట్టు గుర్తించారు. డిసిఎం వ్యాన్ ఉత్తరప్రదేశ్‌కి చెందినదిగా గుర్తించారు. ఎర్ర చందనం దుంగలను తరలిస్తున్న కర్నూలుకు చెందిన ప్రతాప్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన హరిప్రకాష్, ఢిల్లీకి చెందిన సత్య బాహులను అదుపులోకి తీసుకొన్నారు. ఎర్ర చందనంతోపాటు డిసిఎం వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సైన్‌బోర్డుల్లో 60 శాతం కన్నడపై ఆర్డినెన్స్ తెస్తాం:సిద్ధరామయ్య

**తెలంగాణ వీణ/బెంగళూరు:** రాష్ట్రవ్యాప్తంగా వ్యాపార సంస్థల సైన్ బోర్డులు, నేమ్‌ప్లేట్లలో 60 శాతం చోటు కన్నడలో ఉండాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య గురువారం చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా ఈ మేరకు మార్పులు చేయాలని ఆయన షాపుల యజమానులను ఆదేశించారు. ఈ ఉత్తర్వులు అమలయ్యేలా చూడడం కోసం ఒక ఆర్డినెన్స్‌ను తీసుకు వస్తామని కూడా ఆయన చెప్పారు. సైన్‌బోర్డులు, నేమ్‌ప్లేట్లు, అడ్వర్టయిజ్‌మెంట్లు కన్నడ భాషలోనే ప్రదర్శించాలని డిమాండ్ చేస్తూ కన్నడ అనుకూల సంస్థలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ స్పష్టత ఇచ్చారు. నేమ్‌బోర్డులపై 60 శాతం కన్నడ ఉండాలన్న నిబంధనను పాటించని వ్యాపార సంస్థల లైసెన్లును రద్దు చేయడం జరుగుతుందని బృహత్ బెంగళూరు మహానగర పాలికె( బిబిఎంపి)గత వారం జారీ చేసిన ఉత్తర్వులను ముఖ్యమంత్రి ప్రకటన మరోసారి సమర్ధించినట్లయింది. బెంగళూరు కార్పొరేషన్ ఈ ఉత్తర్వులు జారీ చేశాక నగరంలో ఈ నిబంధనలు పాటించని వ్యాపారసంస్థలకు వ్యతిరేకంగా కన్నడ అనుకూల ఆందోళనకారులు ఆందోళనలు చేయడం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనల్లో పెద్ద ఎత్తున ఆస్తినష్టం జరగడంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ ..శాంతియుత నిరసనలకు తమ ప్రభుత్వంవ్యతిరేకం కాదని, అయితే ప్రజలు చట్టానికి వ్యతిరేకంగా నడుచుకొనే సంఘటనలను సహించదని స్పష్టం చేశారు. గురువారం ముఖ్యమంత్రి దీనిపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. బిబిఎంపి అధికారులు, సాంస్కృతిక వ్యవహారాల విభాగం అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### భాగ్యలక్ష్మి ఆలయంలో

# అమిత్‌షా పూజలు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశానికి హాజరయ్యేందుకు ముందు చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సమావేశానికి పార్టీ మండల, జిల్లా అధ్యక్షులతో పాటు రాష్ట్ర పదాధికారులను ఆహ్వానించింది. భారతీయ జనతా పార్టీ (బిజెపి) పార్లమెంటులో కనీసం 10 సీట్లను సాధించేందుకు అమిత్ షా వ్యూహాత్మక విధానాన్ని రూపొందించనున్నారు.తెలంగాణలో అమిత్ షా ప్రణాళిక ప్రకారం డిసెంబర్ 28న 1200 మంది బీజేపీ సభ్యులతో రంగారెడ్డిలోని కొంగరకలాన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, డీకే అరుణ, బండి సంజయ్, ధర్మపురి సహా బీజేపీ సీనియర్ నేతలతో ఆయన సమావేశం కానున్నారు. అరవింద్, తదితరులు పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.2019 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచిఆ పార్టీ కేవలం 4 సీట్లు మాత్రమే గెలుచుకుంది. అలాగే, నవంబర్ 30 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రెండు ఉప ఎన్నికలు, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో గెలిచిన తర్వాత ఒక సమయంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రధాన సవాలుగా నిలిచింది. అయితే దాని ఓట్ల వాటాను మెరుగుపరుచుకోవడంతో పాటు దాదాపు 14 శాతానికి రెట్టింపు అయింది. 119 మంది సభ్యులున్న సభలో బిజెపి సంఖ్య ఎనిమిది స్థానాలకు చేరుకున్న విషయం తెలిసిందే.

# రాష్ట్ర సంపదను ప్రజలకు అంకితం చేస్తాం

**- మాది ప్రజల ప్రభుత్వం... ఇందిరమ్మ రాజ్యం తెస్తాం!**

**- అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం!!**

**- అబ్దుల్లాపూర్‌మెట్‌లో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తమ ప్రభుత్వం ప్రజల చేత, ప్రజల కోసం అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వమని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్ర సంపద ప్రజలకు అంకితం చేసి 'ఇందిరమ్మ రాజ్యం' స్థాపించడమే ప్రజాపాలన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన దశాబ్ద కాలంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని గుర్తు చేశారు. రెండు పడక గదుల ఇళ్ల కోసం పేద కుటుంబాలు ఎప్పుడు వస్తాయి అని ఎదురుచూస్తున్నారని, గడిచిన 10 ఏళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికే తమ ప్రభుత్వం ప్రజల వద్దకు వెళ్లి ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి ప్రజాపాలన కార్యక్రమం తీసుకొచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరు 6 గ్యారెంటీలు పొందడానికి దరఖాస్తు చేసుకోవచ్చని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ వివక్షతకు తావులేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీలు కచ్చితంగా అందిస్తామని పేర్కొన్నారు.పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ కర్తవ్యమని, ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేసి తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని నిరూపించామన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం చేసిని వెంటనే రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించడానికి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించి దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయం రూ.10 లక్షల రూపాయలకు పెంచడం ద్వారా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఎంతో లబ్ధి జరుగుతున్నదని వెల్లడించారు. అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కోసం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా దరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజాపాలన కార్యక్రమం జనవరి 6 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టి దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలు ఎవరు ఇబ్బందిపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల దగ్గరకి వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాపాలన తెలంగాణలోనే మొదలైందన్నారు.ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట తాను పాదయాత్ర చేసిన సమయంలో మహిళలు వారి సమస్యలు వివరించి ఇందిరమ్మ రాజ్యం కావాలని ప్రజలు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వంలో ఉన్న రెవెన్యూ, పోలీస్ వ్యవస్థలతో పాటు ప్రతి సంస్థ, వ్యవస్థ నా కోసమే ఉందన్న భావన ప్రతి పౌరుడికి కలిగించే బాధ్యతగా ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్య పాలన ఉంటుందన్నారు. నాడు పాదయాత్రలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్‌కు వచ్చినప్పుడు ఇళ్లు లేని పేద ప్రజలు తనను కలిశారని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి ఆర్థిక సాయం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం నేడు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేసుకునే లబ్ధిదారుడికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రసంగిస్తూ వచ్చే నెల 6 వరకు ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీల లబ్ది కోసం ప్రజలు దరఖాస్తులు ఇవ్వొచ్చని, ఒకవేళ అందుబాటులో లేనివారు ఈ వారం రోజుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా వార్డులలో ఉన్న అధికారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ%శీ% చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జనవరి 6 వరకు వారం రోజుల పాటు దరఖాస్తుల స్వీకరిస్తామని తెలిపారు. (డిసెంబర్ 31,జనవరి 1 సెలవు రోజులు మినహా) అభయహస్తం 6 గ్యారంటీల కొరకు కుటుంబం నుండి ఒకే దరఖాస్తూ మాత్రమే సమర్పించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి, రసీదు పొందాలని పేర్కొన్నారు. రేషన్ కార్డు ఉంటేనే దరఖాస్తు చేయాలనే నిబంధన లేదని, ఆధార్ కార్డ్ జిరాక్స్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, వదంతులు నమ్మవద్దని అందజేసిన ప్రతి దరఖాస్తును స్వీకరిస్తామని వెల్లడించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు రశీదు, దరఖాస్తు నంబర్ భద్రపరచుకోవాలని, ప్రజల నుంచి తీసుకున్నా దరఖాస్తులను అధికారులు జాగ్రతగా భద్రపరచాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు సజావుగా జరగాలని, ఆయా అధికారులు, బృందాలు ఎలాంటి అలసత్వం వహించవద్దన్నారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా స్వీకరించాలన్నారు. సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ హన్మంతు, స్పెషల్ ఆఫీసర్ శృతి ఓజా, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, జిల్లా పరిషత్ సిఈఓ దిలీప్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ప్రభాకర్, సిపిఓ సౌమ్య, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, ఎంపిడిఓ, గ్రామ సర్పంచ్ కిరణ్, ఎంపిపి రేఖ మహేందర్, జెడ్పీటీసీ బీంగి దాస్, సంబంధిత అధికారులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

### తాగి దొరికితే

# రూ.15 వేల జరిమానా

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు ప్రజానీకం సిద్ధమైంది. పబ్బులు, క్లబ్బులు, బాంకెట్ హాల్స్ ఆల్రెడీ బుక్ అయిపోయాయి. ముఖ్యంగా హైదరాబాద్ లో డిసెంబర్ 31న చాలా సందడిగా ఉంటుంది. ఆరోజు ఎలా ంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబర్ 31 సాయింత్రం నుంచే తనిఖీలు చేపట్ట నున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయనున్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తులకు రూ.15000 వరకు జరిమానా విధించాలని నగర పోలీసులు నిర్ణయించారు. మొదటిసారి డ్రంక్ అండ్ చేసిన వారికి రూ. 10,000 ఫైన్ ఉంటుంది. గరిష్టంగా 6 నెలల జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది. రెండు లేదా అంతకంటే ఎక్కువసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే వారికి రూ.15,000 జరిమానా విధిస్తారు. 2 సంవత్సరాల వరకు జైలు శిక్షను పడొచ్చు. ఆదివారం రాత్రి 8 గంటల నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు. జరిమానాలు, జైలు శిక్షతో పాటు తీవ్రతను బట్టి డ్రైవింగ్ లైసెన్స్‌లు కూడా స్వాధీనం చేసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అతి చేస్తే శాశ్వతంగా లైసెన్స్ రద్దు చేస్తామని స్పష్టం చేస్తున్నారు.

# ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులకే ప్రభుత్వ పథకాల ఫలాలు

**- జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి రాహుల్**



**తెలంగాణ వీణ/చెన్నూరు:** ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్దిదారులకు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి రాహుల్ తెలిపారు. గురువారం ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా చెన్నూరు నియోజకవర్గంలోని భీమారం మండలం, నర్సింగాపురం, చెన్నూర్ పట్టణంలోని మున్సిపల్ వార్డులు, కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యచరణ ప్రకారం గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత అధికారుల ద్వారా దరఖాస్తు ఫారాలు అందించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి వార్డు, గ్రామ సభ వద్దకు రావాలని, కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు అందజేయాలని, ఈ పథకాలకు సంబంధించి కుటుంబం యూనిట్గా పరిగణించబడుతుందని, దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బాలికలు, మహిళలకు ఉచిత రవాణా లాంచనంగా ప్రారంభించడంతో పాటు 5 లక్షల రూపాయలు ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు (ప్రభుత్వ సెలవులు మినహాయించి) ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 311 గ్రామపంచాయతీలు, 7 పురపాలక సంఘాలు ఉన్నాయని, ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న దరఖాస్తుల స్వీకరణ 1 వేయి 702 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారులను నియమించి సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణలో స్త్రీ, పురుషులకు వేర్వేగా క్యూ లైన్లు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని, స్వీకరించిన దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ప్రతి దరఖాస్తుకు ఒక ప్రత్యేక సంఖ్యను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. దళారీ వ్యవస్థను నమ్మవద్దని, ఎవరైనా ప్రలోభాలకు గురి చేసినట్లయితే సమాచారం అందించాలని, వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణికి ఆయన సేవలు మరువలేనివి

**జిఎం ఈ అండ్ఎం ఎంజి.ప్రసాద్కు ఆత్మీయ సన్మానం**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** సింగరేణి సంస్థలో ఈ అండ్ ఎం విభాగంలో వివిధ ఏరియాలో వివిధ హొదాలలో పని చేసి ప్రస్తుతము జిఎం(ఈ అండ్ ఎం) స్టోర్స్ గా పనిచేస్తూ ఈ నెల 31 తేదీన పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఎంజి.ప్రసాద్ ను గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ డిపార్ట్మెంట్ డైరక్టర్ టెండర్ కమిటీ వారు ఘనంగా సన్మానించడం జరిగింది. డైరక్టర్ (ఆపరేషన్స్) అండ్ టెండర్ కమిటీ ఛైర్మన్ ఎన్.వి.కే.శ్రీనివాస్ ప్రసాద్ కు పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పలు పదవుల్లో ప్రసాద్ క్రమ శిక్షణతో అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఈ అండ్ ఎం విభాగానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవి విరమణ వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) అండ్ టెండర్ కమిటీ ఛైర్మన్ ఎన్.వి.కే.శ్రీనివాస్, జిఎం(పర్చేస్) ఎం.సుబ్బారావు, జిఎం(ఎఫ్ అండ్ ఏ)ఎం .సుబ్బారావు, జిఎం ఓసిపి డివిఎస్ఎస్ రాజు, జిఎం(యూజి మైన్స్) వై.రఘు రామి రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలంటూ ఆందోళన

**- శ్రీసాయికృష్ణానగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి**



**తెలంగాణవీణ/కాప్రా:** కాప్రా సర్కిల్ పరిధిలో సర్వే నెంబరు 177లోని సమస్యను పరిష్కరించాలంటూ కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. ఇరువైఎళ్ల కిందట సర్వే నెంబరు 177లొని సుమారు 13 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన లేవుట్ లో ప్లాట్లు కొనుగోలు చేశామని, అయితే కొందరు 199/1 సర్వే నెంబరు సరిహద్దులు వ్యవహారంలో భూ వివాదాన్ని సృష్టిస్తూ తమ కాలనీ అభివద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. అసైన్డ భూములను అమ్ముకుంటూ కమర్షియల్ షెడ్డను ఏర్పాటు చేసి వ్యాపారం నిర్వహిస్తూ తమ కాలనీవాసులు బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో తప్పుడు సర్వే రిపోర్టుతో అధికారులను, కాలనీసంక్షేమ సంఘాల ప్రతినిధులను భయాందోళనకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారాని ఆరొపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ కాలనీలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు తగిన న్యాయం చేకూర్చాలని ఆందోళన చేపట్టారు. కొందరు భూకబ్జాదారులు భూవివాధాలను సృష్టిస్తూ ఏలాంటి ఆదారాలు లేకుండా బెదిరింపులకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. జీహెచ్ఎంసీ, రెవిన్యూ, అధికారులను తప్పతొవ పట్టిస్తూ కాలనీలో అనుమతులు, రిజిస్టేషన్లు అడ్డుకుంటున్నారని విమర్శించారు. కాలనీలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లతో ప్రభుత్వ ఆదాయానికి బారీగా గండిపడుతుందన్నారు. రిజిస్ట్రేషన్ నిలిపి వేయడానికి సరైన కారణం చెప్పకుండా అధికారులు పోంతన లేని సమాదానాలుచెబుతున్నారని కాలనీవాసులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. 2003లో చర్లపల్లి డివిజన్ సర్వే నంబర్ 177లో శ్రీసాయికృష్ణానగర్ కాలనీ ఏర్పడిందనీ . 211 ప్లాట్లతో ఏర్పడిన ఈ కాలనీలో కొంత కాలం పాటుగా రిజిస్ట్రేషన్లు సజావుగానే సాగాయన్నారు. అయితే పట్టా స్థలాల్లో రిజిస్టేన్లను నిలిపివేసిన అధికారులు అటూ సర్వే నెంబరు 199/1లోని ప్రభుత్వ స్థలాన్ని అక్రమించుకుని గదుల నిర్మాణాలు, బారీ షెడ్లను నిర్మించి విక్రయాలు చేపడుతున్నా ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...




**తెలంగాణ వీణ/కాప్రా:** కాప్రా సర్కిల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం కాప్రా సర్కిల్, చర్లపల్లి డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కర కార్యక్రామన్ని నిర్వహించారు. డివిజన్ పరిధిలోని కుషాయిగూడ కూరగాయల మార్కెట్ భవనం, బస్ స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుమూల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలన పోయి ప్రజా పాలన ప్రారంభమైందన్నారు.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం పేరిట ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నారన్నారు , 2024 జనవరి 6 తేదీ వరకు అర్హులైన ప్రజలందరూ తమ తమ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం కుషాయిగూడ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా అధికారులు పార్టీలకు అతీతంగా పారదర్శకంగా పనిచేసే అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసులపోచయ్య గౌడ్, డివిజన్ అధ్యక్షుడు గడ్డం యాదగిరి, డాక్టర్ ఎ.ఎస్.రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ రాఘవరెడ్డి, కంసాని సీతారాం రెడ్డిజ్ పెద్ది నాగరాజు గుప్తా, సింగిరెడ్డి వెంకట్రెడ్డి, పెద్ది శ్రీనివాస్ గుప్తా, గోపాల్ యాదవ్, యువ నాయకులు కాసుల సతీష్ గౌడ్, గద్దల క్రాంతి, గుమ్మడి అరుణ్, రాగిరి సాకేత్ గౌడ్, ప్రణీత్ చారి, కృష్ణలు పాల్గొన్నారు.

## 139వ కాంగ్రెస్ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** పరకాల మున్సిపాలిటీ పట్టణంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పారీ 4వ వార్డు అధ్యక్షడు బొచ్చు కుమార్ మహరాజ్,5వ వార్డు అధ్యక్షుడు గడ్డం చిరంజీవి పాల్గొనడం జరిగింది ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నకాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం కొత్త భారతదేశ వారికి నాంది అని అన్నారు పరాయి పాలన దేశ సంఖ్యల నుండి విముక్తి కల్పించిన పార్టమమమమ ఈ దేశ ప్రజల కోసం పుట్టిన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో జెరుపోతుల గోపి ఏకు సారయ్య ఏకు మనోజ్ మారేపల్లి సురేష్ యాకుబ్ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మచ్చ సుమన్ కందుకూరి రాంప్రసాద్, ఏలుతూరి వర్ధన్ మడికొండ సంపత్ దుప్పటి రాజేష్ ఏకు బొబ్బిలి కొయ్యడ కుమార్లు పాల్గొన్నారు.

## కార్మికుల ప్రోత్సాహంతో మరింత బలంగా పోరాటాలు



**తెలంగాణ వీణ/మందమర్రి:** ముగిసిన సింగరేణి గుర్తింపు కార్మిక ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ను నమ్మి, ఓటేసి, కార్మిక వర్గం ఆదరించారని, కార్మికులు ఇచ్చిన మెజార్టీ, ప్రోత్సాహంతో మరింత బలంగా పోరాటాలు నిర్వహిస్తామని యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారి వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో సిఐటియు బలం చేకూరేలా సింగరేణి వ్యాప్తంగా యూనియన్ ను కార్మికులు మూడో స్థానంలో నిలబెట్టడం జరిగిందని, యూనియన్ భారీ మెజార్టీ కోసం కష్టపడిన యూనియన్ నాయకులు, కార్యకర్తలకు, కార్మికులకు విప్లవ అభివందనాలు తెలియజేశారు. గుర్తింపు సంఘంగా ఏరియాలో ప్రాతినిధ్య సంఘంగా ఏఐటీయూసీ గెలుపునకు పూర్తిస్థాయి మద్దతు తెలిపి, ఏరియాలో గెలిపించిన టిబిజికెఎస్ కు శుభాకాంక్షలు తెలిపారు. గుర్తింపు సంఘంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేసి, కార్మికుల మన్ననలు పొందాలని ఏఐటీయూసీ కి సూచించారు. డబ్బు, మద్యం, బిర్యానీ వంటి ప్రలోభాలకు సైతం లొంగిపోకుండా సిఐటియు ను నమ్మి, యూనియన్ గా తాము నిజాయితీగా చేసిన పోరాటాలను గమనించిన కార్మిక వర్గం, గతంలో కన్నా ఎక్కువ మెజార్టీ ఇచ్చి వెన్నంటి ఉన్న ఏరియా, ఆర్జి 1,అర్జి 2 కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా గతంలో మాదిరి తూతూ మంత్రంగా సేఫ్టీ, మైన్స్ కమిటీలు నిర్వహించకుండా, ఏరియాలో క్వార్టర్ల సమస్యను, గనులకు వెళ్లే రోడ్డు మార్గాలు, ఇంటి కిరాయి (హెచ్ఆర్ఏ) వంటి సమస్యలే కాకుండా కార్మిక వాడల్లోని మంచినీరు, పారిశుద్ధ్య సమస్యలపై యాజమాన్యంతో స్ట్రక్చరల్ సమావేశాలను సక్రమంగా నిర్వహించి, కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో సమస్యల తోపాటు కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకై మిగిలిన కార్మిక సంఘాలను సైతం కలుపుకొని, పోరాటం చేసి అమలు చేయించేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. గతంలో కన్నా ఎక్కువగా కార్మిక వర్గాన్ని అంటిపెట్టుకొని, కార్మిక సమస్యలను యాజమాన్యం దృష్టి తీసుకువెళ్లి, గెలిచిన సంఘంపై ఒత్తిడి పెంచి, అమలు చేసే విధంగా పోరాడు తామని, కార్మికులు ఇచ్చిన మెజార్టీనే తమకు మరింత బలాన్ని చేకూరుస్తుందన్నారు. అందరం కలిసి బాధ్యతగా కష్టపడి పని చేస్తూ, సింగరేణిని కాపాడుకుంటూ, కార్మిక హక్కులను సైతం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**- అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. గురువారం రంగ రంగ వైభవంగా అశ్వాపురం మండలం అమెర్దా గ్రామంలో ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ప్రతి గడపకూ సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి 6 గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి రైతు భరోసా చేయూత గృహ జ్యోతి ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తులు ఉచితంగా ప్రజలకు ఇస్తున్నామని ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. దరఖాస్తులు జిరాక్స్ తీయుటకు నమమాత్రపు ధర తీసుకోవాలని చెప్పారు. ఎక్కువ వసూళ్లు చేస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసు నమోదు సెంటర్ మూసివేస్తామని చెప్పారు. దరఖాస్తులు పూర్తి చేయుటకు అన్ని కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు దళారులను నమ్మొద్దని ఎవరైనా ప్రజలను తప్పుదోవ పట్టిస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. సలహాలు సూచనలు కొరకు ప్రజాపాలన కేంద్రాల అధికారులను సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో కేంద్రంలో ఎగిరేది కాంగ్రెస్ జెండా

**తెలంగాణ వీణ/మందమర్రి:** రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి, కేంద్రంలో అధికారంలోకి వస్తుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్, నాయకుడు పైడిమల్ల నర్సింగ్ లు ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో సంజయ్ గాంధీ విగ్రహం వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ గౌడ్, సుదర్శన్, నర్సింగ్ లు మాట్లాడుతూ, బ్రిటిష్ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య కాంగ్రెస్ పార్టీ వారధి గా పని చేస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించడంతోపాటు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాలు పంచుకోవడం జరిగిందన్నారు. అనంతరం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజకీయ పార్టీగా ఆవిర్భావించి, దేశానికి స్వాతంత్ర్య సాధించిన పార్టీ గా దేశంలో అధికారంలోకి రావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అంచెలంచెలుగా ఎదుగుతూ, దేశవ్యాప్తంగా బలమైన పార్టీగా నిలిచిందని తెలిపారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అతి త్వరలో పట్టణంలోని అన్ని వార్డులు పర్యటిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరిస్తారన్నారు. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కదారి జీవన్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు కనకం రాజు పాల్గొన్నారు.



## కుంపటి పక్కన నిద్రించిన వ్యక్తి మృతి



**తెలంగాణవీణ/న్యూఢిల్లీ :** ఢిల్లీలోని అంగన్‌వాడీ వలీ ప్రాంతంలో బౌనర్స్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి రాత్రివేళ చలికి తట్టుకోలేక బొగ్గుల కుంపటి పక్కనే నిద్రపోయి మంటల కారణంగా మృతి చెందాడు. ఈ సంఘటన న్యూ మంగళపురిలో జరిగింది. ప్రమాదవశాత్తు బొగ్గులు ఎక్కువగా మండడంతో పక్కనే ఉన్న అతడి దుస్తులకు మంటలు అంటుకోవడంతో చనిపోయాడు. పోలీస్‌లు సమాచారం తెలిసి అక్కడికి వెళ్లగా లోపలివైపు నుంచి గడియ పెట్టి ఉండడంతో తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. నేలపై పడి ఉన్న అతడితోసహా మరికొన్ని వస్తువులు కాలిపోయినట్టు గుర్తించారు. పోస్ట్‌మార్టమ్‌కు మృతదేహాన్ని తరలించారు.

## మిత్రపక్షం శివసేనకు కాంగ్రెస్ షాక్

**- కుదరని సీట్ల పంపకం**




**తెలంగాణవీణ/ముంబై :** మహారాష్ట్రలో మిత్రపక్షం శివసేన (ఉద్ధవ్ వర్గం)కు కాంగ్రెస్ షాక్ ఇచ్చింది. వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 23 సీట్లలో పోటీ చేస్తామని శివసేన చేసిన డిమాండ్‌ను కాంగ్రెస్ తిరస్కరించింది. సార్వత్రిక ఎన్నికల కోసం మహారాష్ట్ర వికాస్ అఘాడీ కూటమిలో భాగస్వాములైన శివసేన, కాంగ్రెస్, ఎన్‌సిపి సీట్ల పంపకం కోసం నేతలు సమావేశమై చర్చించిన తరువాత ఈ పరిణామం చోటు చేసుకుంది. ఉద్ధవ్‌వర్గంలో తగినంత మంది అభ్యర్థులు లేకపోయినప్పటికీ 23 స్థానాలు కోరడం సరికాదని కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ నేత సంజయ్ నిరుపమ్ అభ్యంతరం లేవదీశారు.సీట్లపై నేతలు విభేదాలు మానుకోవాలని పేర్కొన్నారు. ఈ సంక్షోభం తరువాత శివసేన నేతలు వెళ్లిపోయారని, వాళ్లకు అభ్యర్థుల కొరత ఉందని చెప్పారు. శివసేన, శరద్‌పవార్ ఎన్సీపీలో చీలికలు ఏర్పడిన తరువాత కాంగ్రెస్ ఒక్కటే మహారాష్ట్రలో స్థిరమైన ఓటు శాతంతో కనిపిస్తోందని ఆ పార్టీ నేతలు సమావేశంలో తెలిపారు. పార్టీల మధ్య సర్దుబాటు అవసరమని మాజీ సిఎం , మహారాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ చవాన్ పేర్కొన్నారు. ప్రతిపార్టీ ఎక్కువ సీట్ల వాటాను కోరుకుంటున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితుల దృష్టా శివసేన 23 సీట్లు డిమాండ్ చేయడం ఎక్కువేనని ఆయన అభిప్రాయ పడ్డారు.

## ఖతార్‌లో 8 మంది భారతీయులకు తప్పిన మరణశిక్ష

**- తీర్పును సవరించిన ఖతార్ కోర్టు: కేంద్రం**

**తెలంగాణవీణ/న్యూఢిల్లీ:** ఖతార్‌లో మరణశిక్షను ఎదుర్కొంటున్న 8 మంది భారతీయులకు ఉపశమనం లభించింది. వారికి విధించిన మరణశిక్షలను ఖతార్ కోర్టు సవరించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ గురువారం ప్రకటించింది. అయితే తగ్గించిన శిక్షలకు సంబంధించిన తీర్పు వివరాల కోసం ఎదురు చూస్తున్నామని, దీనిపై ఖతార్ పాలకులతో సంప్రదింపులు కొనసాగిస్తూనే ఉంటామని మంత్రిత్వశాఖ తెలిపింది.గతంలో 8 మంది భారత మాజీ నేవీ సిబ్బందికి ఖతార్‌లో కోర్టు మరణశిక్ష విధించింది. ఈ తీర్పు పట్ల భారత ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ తీర్పు రద్దు కోసం న్యాయపరమైన అవకాశాలను అన్వేషిస్తామని భారత ప్రభుత్వం ఇదివరకు ప్రకటించింది. అల్ దహ్రాలోని ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న ఈ 8 మంది భారతీయులను గూఢచర్యానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై గత ఏడాది ఆగస్టులో ఖతార్ ప్రభుత్వం అరెస్టు చేసింది. అయితే వీరిపై నమోదైన ఆరోపణల గురించి ఖతార్ పాలకులు కాని, భారత ప్రభుత్వం కాని వెల్లడించలేదు.



# ఉత్తరాదిని వణికిస్తున్న చలి

**- ఢిల్లీలో పొగమంచుతో ఆలస్యంగా 134 విమాన, 22 రైళ్ల సర్వీస్‌లు**

**- 6 డిగ్రీలకు దిగజారిన ఉష్ణోగ్రత**

**తెలంగాణవీణ/న్యూఢిల్లీ :** ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్‌ల్లో పొగమంచుతోపాటు చలిపులి గజగజలాడిస్తోంది. ఢిల్లీ నగరంలో పొగమంచుకు తోడు చలి తీవ్రత నానాటికీ పెరుగుతోంది. నగరంలో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. గురువారం ఉదయం ఇక్కడ దృశ్యమానత (విజిబిలిటీ) 0 మీటర్లకు దిగజారింది. బుధవారం 110 విమానాలు ఆలస్యంగా నడవగా, గురువారం దాదాపు 134 జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ప్రయాణికులు తమ టిక్కెట్లను ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా రీషెడ్యూల్ చేసుకోవచ్చని ఎయిరిండియా ప్రకటించింది. రైళ్ల సర్వీస్‌లపై కూడా ఈ ప్రభావం



కనిపిస్తోంది.సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్, ప్రయాగ్ రాజ్ ఎక్స్‌ప్రెస్ తోపాటు 22 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. పాలం విమానాశ్రయంలో 25 మీటర్లు, సఫ్దార్ గంజ్‌లో 50 మీటర్ల దూరం వరకు మాత్రమే కనిపిస్తోంది. గురువారం ఢిల్లీ నగరంలో ఉష్ణోగ్రత కొన్ని చోట్ల 6 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. తాజాగా సగటు నాణ్యత 351కు పడిపోయింది. ఉదయం 5.30 గంటల సమయంలో ఉత్తరప్రదేశ్, హర్యానా, వాయువ్య రాజస్థాన్ ప్రాంతాల్లో దృశ్యమానత (విజిబిలిటీ) 25 మీటర్లు మాత్రమే ఉంటోంది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్‌ల్లో 31 వ తేదీ వరకు పొగమంచు అతి తీవ్రంగా ఉండవచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది.ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాయువ్య ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్‌ను మరికొన్నాళ్లు కొనసాగిస్తున్నట్టు తెలియజేసింది. గురు, శుక్రవారాల్లో ఘజియాబాద్, అలీగఢ్ జిల్లాల్లో పాఠశాలల వేళలను అధికారులు మార్చారు. కొన్ని చోట్ల శెలవులు కూడా ప్రకటించారు. బుధవారం పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో మొట్టమొదటిసారి అత్యల్పంగా 2 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. విపరీతమైన పొగమంచువల్ల దారి కనిపించకపోవడంతోప్రమాదాలు జరుగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం జరిగిన ప్రమాదాల్లో 8 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే.

# ప్రియాంక గాంధీ దంపతుల భూ లావాదేవీలపై ఇడి దర్యాప్తు

**తెలంగాణవీణ/న్యూఢిల్లీ:** కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా ఒక రియల్ ఎస్టేట్ ఏజెంట్ నుంచి 2005-06లో కొనుగోలు చేసిన మూడు స్థలాలతోపాటు ఆయన భార్య ప్రియంక గాంధీ వాద్రా జరిపిన భా లావాదేవాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఇటీవల దాఖలు చేసిన మనీలాండరింగ్ చార్జిషీట్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) వెల్లడించింది. రాబర్ట్ వాద్రాతో సంబంధాలు ఉన్న ఎన్‌ఆర్‌ఐ వ్యాపారి సిసి తంపితోపాటు మధ్యవర్తి సంజయ్ భండారీ బంధువైన సుమిత్ ఛద్దాపై నవంబర్‌లో కోర్టులో ఇడి చార్జిషీట్(ప్రాసిక్యూషన్ ఫిర్యాదు) దాఖలు చేసింది.రాబర్ట్ వాద్రా, ప్రియాంక గాంధీ వాద్రాలను చార్జిషీట్‌లో నిందితులుగా ఇడి ప్రస్తావించనప్పటికీ ఫిర్యాదులో వారిద్దరి పేర్లు ప్రేర్కొనడం మాత్రం ఇదే మొదటిసారి. ఢిల్లీలోని ప్రత్యేక పిఎంఎల్‌ఎ కోర్టు ఈ చార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకుని కేసు విచారణను జనవరి 29వ తేదీకి లిస్టింగ్ చేసింది. 2016లో భండారీ లండన్‌కు పారిపోగా ఇడి, సిబిఐ చేసిన న్యాయ అభ్యర్థనపై స్పందిస్తూ ఆయనను భారత్‌కు లప్పగించడానికి జనవరిలో బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించింది. విదేశాలలో ఉన్న తన ఆస్తులను వెల్లడించలేదన్న ఆరోపణలపై భండారీపై మనీ లాండరింగ్ ఆరోపణలను ఇడి, సిబిఐ దర్యాప్తు చేస్తున్నాయి. 37 ఏళ్ల తంపిపై 2015లో ఫెమా కేసును నమోదు చేసిన ఇడి వాద్రాలు హూమి కొనుగోలు, అమ్మకం లావాదేవీలు జరిపినట్లు తమ దృష్టికి వచ్చిందని తన చార్జిషీట్‌లో తెలిపింది.రాబర్ట్ వాద్రాకు, తంపికి మధ్య గాఢమైన సుదీర్ఘ అనుబంధం ఉందని కూడా ఇడి పేర్కొంది. గతంలో రాబర్ట్ వాద్రాను ఇడి ప్రశ్నించగా తాను ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని ఆయన వాదించారు. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌కి చెందిన రియల్ ఎస్టేట్ ఏజెంట్ హెచ్‌ఎల్ పహ్వా ద్వారా హర్యానాలోని ఫరీదాబాద్‌లోగల అమీర్‌పూర్ గ్రామంలో 2005-2008 మధ్య 486 ఎకరాలను తంపి కొనుగోలు చేశారని ఇడి తెలిపింది. 2005-06 మధ్య కాలంలో రాబర్ట్ వాద్రా కూడా హెచ్‌ఎల్ పహ్వా నుంచి అమీర్‌పూర్‌లో 40.08 ఎకరాల విస్తీర్ణంలో మూడు స్థలాలు కొనుగోలు చేసి 2010 డిసెంబర్‌లో హెచ్‌ఎల్ పహ్వాకే విక్రయించినట్లు చార్జిషీట్‌లో ఇడి పేర్కొంది. 2006 ఏప్రిల్‌లో ప్రియాంక గాంధీ వాద్రా అమీర్‌పూర్‌లో 5 ఎకరాల వ్యవసాయ భూమిని హెచ్‌ఎల్ పహ్వా నుంచి కొనుగోలు చేసి 2010 ఫిబ్రవరిలో అదే భూమిని హెచ్‌ఎల్ పహ్వాకు విక్రయించారని ఇడి తెలిపింది.ఈ లావాదేవీలకు సంబంధించి జరిగిన ధన మార్పిడి పహ్వా లెక్కల్లో చూపలేదని ఇడి తెలపింది. రాబర్ట్ వాద్రా కూడా మొత్తం డబ్బును పహ్వాకు చెల్లించలేదని తమ దృష్టికి వచ్చిందని, దీనిపై దర్యాప్తు జరుపుతున్నామని ఇడి తెలిపింది. ఈ కేసులో 2020 జనవరిలో తంపిని ఇడి అరెస్టు చేసింది. రాబర్ట్



వాద్రాకు తంపి చాలా సన్నిహితుడని ఇటీవల ఒక ప్రకటనలో ఇడి తెలిపింది. తంపి ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు.రాబర్ట్ వాద్రా లడన్‌లోని తన భవానాన్ని మరమ్మతులు చేసి అందులోనే నివసిస్తున్నారని, ఇది మనీలాండరింగ్ ద్వారా వచ్చిన సొమ్ముగా అనుమానిస్తున్నామని ఇడి పేర్కొంది. 2017 ఫిబ్రవరిలో భండారీతోపాటు ఇతరులపై ఇడి క్రిమినల్ కేసు నమోదు చేయగా దాన్ని పరిగణనలోకి తీసుకున్న ఆదాయం పన్ను శాఖ 2015కి చెందిన నల్ల ధనం చట్టం కింద ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసింది.

# బిజెపికి 400కి పైగా సీట్లు ఖాయం: శామ్ పిట్రోడా

**- కాంగ్రెస్ నాయకుడు శామ్ పిట్రోడా అనుమానం**


**తెలంగాణవీణ/న్యూఢిల్లీ:** ఎలెక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఇవిఎం)పై కీంగ్రెస్ నాయకుడు శామ్ పిట్రోడా గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. ఇవిఎంలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించని పక్షంలో 2024 సార్వత్రిక ఎన్నికల లో బిజెపి 400కి పైగా స్థానాలను గెలుచుకుంటుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలను భారత్ భవిష్యత్తును నిర్ణయించేవిగా ఆయన అభివర్ణించారు. ఇవిఎంలపై వస్తున్న భాయందోళనలను ఎన్నికల కమిషన్ మాత్రం నిత్యం కొట్టివేస్తూ అనుమానాలను నివృత్తి చేయడానికి ప్రయత్నిస్తోంది.అయితే కాంగ్రెస్‌తోసహా కొన్ని ప్రతిపక్షాలకు చెందిన నాయకులు మాత్రం ఇవిఎంలద్వారా అక్రమాలకు పాల్పడడం సాధ్యమేనన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 100 శాతం ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రెయిల్(వివిపాట్) ఉండాలని, ఆ స్లిప్పులను బాక్సులలో వేయడానికి బుదులుగా ఓటర్లకు అందచేయాలని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుడు శామ్ పిట్రోడా ఒక వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇవిఎంలకు సంబంధించిన లోపాలను వెంటనే సరిచేయని పక్షంలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 400కిపైగా సీట్లను గెలుచుకుంటుందని వ్యాఖ్యానించారు. అయోధ్య రామాలయంపై తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని, మతం అన్నది వ్యక్తిగతమని, దాన్ని



రాజకీయాలతో మిళితం చేయకూడదని పిట్రోడా అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టనున్న మణిపూర్-ముంబై భారత్ న్యాయ యాత్ర గురించి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలకు భారతదేశ భవిష్యత్తుకు సంబంధించినవని, ఎటువంటి దేశాన్ని నిర్మించాలను కుంటున్నామో ఈ ఎన్నికలు నిర్ణయిస్తామని ఆయన అన్నారు. అన్ని మతాలను గౌరవించాలని, రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలని, పౌర సమాజం స్వేచ్ఛగా పనిచేయాలని చెప్పే మన రాజ్యాంగ నిబంధనలకు లోబడి నిర్మించే దేశమా లేక ఒక మతాధిపత్యం ఆధారంగా నిర్మంచే దేశమా అని పిట్రోడా ప్రశ్నించారు. ఇవిఎంలపై ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మదన్ బి లోకూర్ అధ్యక్షతలోని సిటిజన్స్ కమిషన్ ఆన్ ఎలెక్షన్స్ అనే ఎన్‌జిఓ విడుదల చేసిన ఒక నివేదికను ఉటంకించారు. ఓటరు ధ్రువీకరించుకునే విధంగా వివిపాట్ విధానాన్ని పూర్తిగా మార్చాలని ఆ నివేదికలో సిఫార్సు చేశారని ఆయన తెలిపారు. దీనిపై ఎన్నికల కమిషన్ స్పందిస్తుందని ఎదురుచూశానని, కాని అది జరగకపోవడంతోనే తాను మాట్లాడాల్సి వస్తోందని ఆయన అన్నారు. ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిపోయాయని, ఇక జరగనున్నది 2024 సార్వత్రిక ఎన్నికలేనని ఆయన తెలిపారు. ఆ ఎన్‌జిఓ ఇచ్చిన నివేదిక ప్రకారం ఇవిఎంలపై విశాసం కొరవడుతోందని, విశ్వాసం పాదుగొల్పడానికి ఎన్నికల కమిషన్ తప్పనిసరిగా స్పందించాల్సి ఉంటుందని పిట్రోడా చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యం గాడి తప్పిందని తాను నమ్ముతున్నానని, మన దేశం రోజురోజుకూ నియంతృత్వంలోకి జారుకుంటోందని ఆయన అన్నారు.ఇప్పుడు ఏక వ్యక్తి పాలనే నడుస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో 400కి పైగా స్థానాలను గెలుయుకుంటామన్న బిజెపి విశ్వాసం గురించి ప్రశ్నించగా అలా చేయగలమని వారు(బిజెపి) భావిస్తే వారికి గల అధికారాలేనని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై ఇకనిర్ణయం తీసుకోవలసింది ప్రజలేనని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల లోపు ఇవిఎం లోపాలను సరిదిద్దాల్సి ఉంటుందని, అలా జరగని పక్షంలో 400 స్థానాలపై బిజెపి ధీమా నిజం కావచ్చని ఆయన చెప్పారు. ఒకవేళ ఇవిఎంలను సరిదిద్దితే 400 స్థానాలు వారికి దక్కకపోవచ్చని ఆయన చెప్పారు.

## ఆందోళనలో ప్రజలు.. 24 గంటల్లో 692 కరోనా కేసులు

**తెలంగాణవీణ/న్యూఢిల్లీ:** భారత్ లో కోవిడ్-19 కేసులు భారీగా నమోదవుతున్నాయి. గడిచిన 24 గంటల వ్యవధిలో 692 కొత్త కరోనా కేసులు బయటపడ్డాయి. దీంతో మొత్తం కరోనా కేసుల సంఖ్య 4,50,10,944కి చేరింది. తాజా కేసులతో కలిపి దేశంలో



4,097 యాక్టివ్ కేసులున్నాయి. వైరస్ నుంచి 4,44,73,448 మంది కోలుకున్నారు. ఇక 24 గంటల వ్యవధిలో ఆరుగురు మృతిచెందారు. మహారాష్ట్రలో ఇద్దరు, ఢిల్లీ, కర్ణాటక, కేరళ, పశ్చిమబెంగాల్‌లో ఒక్కొక్కరు చొప్పున చనిపోయారు. దేశవ్యాప్తంగా 5,33,346 కొవిడ్ మరణాలు సంభవించాయని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది. బుధవారం వరకు జెఎన్.1 సబ్-వేరియంట్ 109 కేసులు కనుగొనబడ్డాయి. జెఎన్.1 వేరియంట్ వల్ల కలిగే ప్రమాదం తక్కువగానే ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) దేశంలో కరోనా వైరస్ కేసులు అకస్మాత్తుగా పెరగడంతో ఆసుపత్రులలో నమోదయ్యే కోవిడ్-19 అనుమానిత లేదా పాజిటివ్ కేసుల కోసం మార్గదర్శకాలను విడుదల చేసింది.



# కేంద్ర - రాష్ట్ర సంబంధాలు రాజకీయాలకు అతీతం

**- మర్యాదపూర్వక సంప్రదాయాన్ని పునరుద్ధరించిన తెలంగాణ ప్రభుత్వం**










**తెలంగాణ వీణ :** రాగద్వేషాలకు అతీతం తమ ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో సారి రుజువు చేశాడు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తొలినాళ్లలోనే అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను పలకరించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అదే తరహాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని మర్యాద పూర్వకంగా కలుసుకొని తెలంగాణను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర సంబంధాలు బలపడాలనే ఆకాంక్షతో పాటు పరిపాలనలో వ్యక్తిగత,రాజకీయ వైశమ్యాలకు తావివ్వరాదనే సంకేతాలను ముఖ్యమంత్రి తన ఆలోచన సరళితో రుజువు చేశారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోదని, గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లను సరి చేసుకుంటూనే మెరుగైన పాలనను ప్రజలకు చేరువ చేస్తామని ప్రకటించిన విధంగానే కార్యాచరణ అమలుకు చర్యలు తీసుకుంటున్నారు.గత పాలకుల చర్యల కారణంగా కేంద్ర %--% రాష్ట్ర సంబంధాల్లో అనేక అవరోధాలు ఏర్పడ్డాయి.కేంద్రంతో కయ్యానికి కాలు దువ్వడంతో తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా నష్టపోయింది. ఫలితంగా అభివృద్ధి కుంటుపడింది. సంక్షేమ రంగం కుదేలయింది. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు జరపాల్సిన కార్యక్రమాలు, పథకాలు అటకెక్కాయి. కేంద్రం సహాయం అందిస్తామని ముందుకొచ్చినా వద్దుపో అనే ధోరణిని అవలంభించడంతో రాజకీయ వైరం పెరిగింది.వైశమ్యాలు బలపడి చివరికి ప్రోటోకాల్ నిబంధనలను కూడా తుంగలో తొక్కిన పరిస్థతి రాష్ట్ర ప్రజలకు తెలియంది కాదు.గవర్నర్ తో కయ్యం, ప్రధానమంత్రితో వైరం లాంటి వైఖరి ఇక ముందు ఉండరాదని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తుంది. కేంద్ర-రాష్ట్ర సంబంధాలు బలపడాలని కోరుకుం టుంది. రాజకీయంగా సిద్దాంతపరంగా ఉన్న విబేధాలు పాలనా పరంగా జరిగే అభివృద్ధి - సంక్షేమానిక అడ్డుగా పరిణమిం చరాదని భావించింది. అందుకే ఒకడుగు ముందుకేసింది. కేంద్ర ప్రభుత్వంతో ఇప్పటి వరకు ఉన్న వైరం కొనసాగించరాదని నిర్ణయించుకుంది.మర్యాదలు, సహాయ సహకారాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలను కలిసికట్టుగా అమలు చేయడానికి ఆసక్తి కనబరిచింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళా దిశగా పయనిస్తుందనే ఆందోళనను ప్రధానమంత్రి దృష్టికి తెచ్చింది. కేంద్రం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరింది. కేంద్రం నుండి వచ్చే నిధులకు కోత విధించరాదని విజ్ఞప్తి చేసింది. ఈ పరిణామాలను రాష్ట్రంలోని అభివృద్ధికాముకులు స్వాగతిస్తున్నారు. శుభపరిణామం అని అభినందిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కలుసుకోవడం శుభపరిణామంటూ సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.ఉద్యమ కారులు కూడా ఈ చర్యలను స్వాగతి స్తున్నారు. నీళ్లు - నిధులు - నియామకాల ఎజెండాను ముందు కు తీసుకెళ్లాలంటే కేంద్ర సహకారం ఎంతగానో అవసరం అని అంటున్నారు. విభజన చట్టంలోని హామీలను సాధించడానికి ఇదో మంచి పరిణామం అని పేర్కొంటున్నారు. కేంద్రంతో సక్యత లోపించడంతో విభజన హామీలు అమలుకు నోచుకోలేదన్నది జగమెరిగిన సత్యం. ఇక మీదట అలాంటి సమస్య ఉత్పన్నం కారాదన్నది ఇప్పటి ప్రభుత్వ లక్ష్యం అందుకే ఉద్యమ కారుల ఆకాంక్షల మేరకు కేంద్రంతో సక్యతతో కూడిన మెరుగైన సంబం ధాలు కొనసాగించాలని కోరుకుంటున్నారు. పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించవలసి ఉంది. ఆంధ్ర ప్రదేశ్ లో పోలవరం నిర్మాణానికి కేంద్రం నిధులు సమకూరుస్తున్నప్పటికీ తెలంగాణలోని ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హెూదా సాధించలేక పోయారు. బయ్యారంలో ఉక్క కర్మాగారం ఏర్పాటు కూడా పునర్విభజన చట్టంలో పొందు పర్చబడి ఉంది. కేంద్రంతో వైరం కారణంగా గత ప్రభుత్వం ఈ రెండు కీలకమైన హామీలను సాధించడంలో ఘోరంగా విఫలమైంది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ఐటీఐఆర్ ప్రాజెక్టు పునరుద్ధరణ, ఐఐఎం ఏర్పాటు అంశాల్లో కూడా కేంద్రం నిర్ణయం తీసుకోవలసి ఉంది. వాటన్నింటిని సాధించాలంటే కేంద్రంతో సక్యత అత్యంత ఆవశ్యకం. వీటికి తోడు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 2,233 కోట్లు, పెండింగ్ గ్రాంట్లు మరో 1800 కోట్లు కేంద్రం నుండి రావలసి ఉంది. వీటితో పాటు కేంద్ర సహాయంతో ఇంకెన్నో సాధించుకొనే అవకాశం ఉంది. అందుకే రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగాలని ఉద్యమ కారులు కోరు కుంటున్నారు.రాష్ట్రంలో పెట్టుబడులను స్వాగతించాలన్నా, మౌలిక సదుపాయాలను విస్తరించాలన్నా, జాతీయ ప్రాజెక్టులను సాధించాలన్నా కేంద్ర సహకారం తప్పనిసరి.రాజ్యాంగబద్దంగా ఏర్పడిన ప్రభుత్వాల మధ్య పరిపాలనా పరమైన సంబంధాలు బలంగా ఉంటేనే అభివృద్ధి - సంక్షేమం సమ పాళ్లలో ముందుకు సాగుతుందనే నానుడి నుండి గత ప్రభుత్వం పాఠాలు నేర్చుకోని కారణంగా తెలంగాణ ఎంతో నష్టపోయింది.ఇక మీదట అలాంటి పరిస్థితి ఉత్పన్నం కారాదని జనమంతా కోరుకుంటున్నారు.



-కొలను వెంకటేశ్వర రెడ్డి
SP Jails (Retd)
Convenor,
Telangana Uniformed Services JAC
(Police, Prisons, Fire, Transport, Forest, Excise, Weights & Measures 7-Departments)

**వ్యక్తి స్వార్ధంతో కూడిన అభివృద్ధి కంటే కూడా సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని చేసే అభివృద్ధి -సంక్షేమం అత్యం కీలకం**

నిరుద్యోగం సమస్య సమసిపోవాలన్నా, వ్యవసాయ రంగం మరింత ముందుకు సాగాలన్నా, పారిశ్రామిక ప్రగతి సాధించాలన్నా, పేదరికాన్ని నిర్మూలించాలన్నా సమాజ శ్రేయస్సు దృష్యా చేసే ఆలోచనలతో సాగించే ఆచరణాత్మక కార్యాచరణ అత్యం ఆవశ్యకం. ఆ దిశగా ఈ ప్రభుత్వం ముందకు సాగాలని ఆశిద్దాం. తెలంగాణ ప్రజలకు ఉద్యమాలు, నిర్బంధాలు కొత్తేమి కాదు. పాలకుల పనితీరును బేరీజు వేయడంలో దిట్ట. ఎలాంటి ప్రలోభాలకు లొంగని మనస్థత్యం మన ప్రజలది. అందుకే పాలకులు కూడా ప్రజాభిప్రాయాన్ని గౌరవించినంత కాలమే మనుగడ సాగించగలరు. ప్రజల మెప్పు పొందలేని నాడు తీర్పు ఎలా ఉంటుందో ఇటీవలి ఎన్నికలే ప్రత్యక్ష తార్కాణం. కేంద్ర - రాష్ట్ర పాలనాపరమైన సంబంధాల్లో రాజకీయ వైరుధ్యాలు, వ్యక్తిగతక వైశమ్యాలకు తావుండరాదనే రాజ్యాంగ మూల సూత్రాన్ని పాటించి పాలకులు ముందుకు సాగాలని ఆశిద్దాం.

---

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు
# పేదలకు అందించాలి

**- దరఖాస్తుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి**

**- గ్రామ సభలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఆరు పథకాలు ప్రతి పేదవాడికి గ్యారంటీగా అందించాలని కొత్తగూడెం శాశనసభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులకు సూచించారు. చుంచుపల్లి మండలం ఎన్ కే నగర్ బాదావత్ తండా గ్రామ పంచాయతీలో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామ సభకు అయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి రైతు భరోసా గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్లు చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయని అన్నారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండబోదని ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఆరు రోజులపాటు జరిగే గ్రామ వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమకు కావాల్సిన పథకాన్ని దరఖాస్తు రూపంలో అధికారులకు అందించాలని కోరారు. అభయ హస్తం దరఖాస్తుల కొరత లేకుండా అధికారులు చర్యను చేపట్టాలని ప్రతి ఇంటికి దరఖాస్తు చేరేవిదంగా తగిన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తిచేసి పథకాలు అమలు చేయాలనీ కోరారు. సర్పంచ్ సుగుణ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో జెడ్పి సీఈవో విద్యాలత, ఎమ్మార్వో కృష్ణ, ఎంపివో సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థ మనుగడ
# కార్మికుల సంక్షేమమే లక్ష్యం

**- నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తాం**

**- కార్మికులు అప్పగించిన భాద్యతను విస్మరించబోము**

**- 5 షాఫ్టు మైన్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** సింగరేణి సంస్థ పరిరక్షణ మనుగడ కార్మికుల సంక్షేమమే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పని చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా స్పష్టం చేశారు. గురువారం వీకే.5 మెనులో జరిగిన పిట్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల పక్షాన ఉండి కార్మికులు సంస్థ కోసం పోరాడే సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని కార్మికులు గుర్తించారని అన్నారు. ప్రస్తుత గత సర్కారు సంఘాలను బుద్ధి చెప్పి సింగరేణి కార్మికుల మనుగడను కాపాడే సంఘానికి కార్మికులు పట్టం కట్టారని వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. నూతన భూగర్భ గనులు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామని కార్మిక హక్కులను కాపాడతామని అన్నారు. ఎన్నికల సమయంలో కార్మికుల ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయిస్తామని అన్నారు. బొగ్గు బావులను వేలం వేయించే విధానానికి స్వస్తి పలికే విధంగా పాలకులపై వత్తిడి తెస్తామని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమ గుర్తింపు సంఘానికి సహకరించాలని అందించాలని కోరారు. ఏఐటీయూసీని గుర్తింపు సంఘంగా గెలిపించిన కార్మికవర్గానికి అయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలుపొందడంపై సంబురాలు చేశారు. శేషగిరిభవన్ ఆవరణలో బాణాసంచా కాల్చి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. సమావేశంలో యూనియన్ నాయకులు వట్టికొండ మల్లికార్జున్ రావు, బందెల నర్సయ్య, జె.గట్టయ్య, సియాద్రి నాగేశ్వర్ రావు, ఉమాయున్, కత్తెర రాములు, భూక్యా రమేష్, సందెబోయిన శ్రీనివాస్, మురాజ్ తదితరులు పాల్గొన్నారు.



## అభయ హస్తం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: బొంతు శ్రీదేవి



**తెలంగాణ వీణ/కాప్రా:** రాష్ట్ర వ్యాప్తంగా అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. గురువారం జీహెచ్ఎంసీ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ వార్డ్ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ లబ్ధిదారులకు లాంఛనంగా దరఖాస్తులను అందజేశారు. ప్రతిఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన రేషన్ కార్డ్,ఫించన్,గృహ లక్ష్మి,మహాలక్ష్మి,చేయూత వంటి పథకాల కోసం అప్లై చేసుకొని రశీదు ను జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు. లబ్ధిదారులు దరఖాస్తు ఫారంలో వివరాలు నింపడంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ జతచేయాలని తెలిపారు. వార్డ్ కార్యాలయ అధికారులు,ప్రజా పాలన ఆధికారులు,డివిజన్ నాయకులు పాల్గొన్నారు.
ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటిల దరఖాస్తుల స్వీకరణ

## వాజేడులో అడిషనల్ కలెక్టర్ ప్రజా పాలన దరఖాస్తుల కేంద్రాల తనిఖీ



**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు జిల్లా వాజేడు మండలం పెద్దగొల్లగూడెం గ్రామ పంచాయతీలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటిల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం సర్పంచ్ జజ్జరి మేనక అధ్యక్షతన ఎంపిఓ శ్రీకాంత్ నాయుడు టీం అధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వేణుగోపాలరావు, ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఎఎస్పీ, సాకేత్, సందర్శించారు ప్రజా పాలన లో గ్రామస్తుల నుండి అభయ హస్తం దరఖాస్తులు స్వీకరిస్తారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నావారు, పి కోటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు వాజేడు ఎస్సై, పి నగేష్ సబ్ ఇంజనీర్, ఎ రాజేందర్ జుఎల్ఎం,సిఎచ్ ప్రసాద్ టీచర్ , సిఎచ్ మల్లయ్య టీచర్, ఎండీ లతీఫ్ షరీఫ్,ఎఎస్సై , రాధిక గౌడ్ ఎఈఓ, ఈ శ్రావంతి ఎంఎల్ఎచ్ పి పి సత్యనారాయణ సి సి , డి వెంకట రామనర్సయ్య,ఎ సమ్మయ్య ఫీల్డ్ అసిస్టెంట్, ఎం దుర్గలక్ష్మి విఓఎ, రాంబాబు రెవిన్యూ, స్వరూప అంగన్వాడీ ఆశా వర్కర్లు నాగకుశల, కుసుమ,రంభ, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ వీణ/దుండిగల్:** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని 16వ వార్డు కుమ్మరి సంగం నందు ఏర్పాటు చేసిన,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ధరకాస్తుల స్వీకరణ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు కూడా మహాలక్ష్మి, రైతు భరోసా,గృహలక్ష్మీ,ఇందిరమ్మ ఇండ్లు,చేయూత వంటి ప్రభుత్వ పథకాలను జనవరి 6వ తారీకు లోపు ధరకాస్తు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ ప్రవీణ్ మరియు సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్...

**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు జిల్లా గోవిందరావుపేట మండల పస్రా గ్రామానికి చెందిన బైరి శ్రీకాంత్ ప్రమాదవశాత్తు మరణించగా, చల్వాయి గ్రామానికి చెందిన గుర్రం విజయ అనారోగ్యంతో మరణించగా ములుగు మండల జంగాలపల్లి గ్రామానికి చెందిన చింతరెడ్డి మధుకర్ రెడ్డి గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పరామర్శించి వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.



## ఆరు గ్యారంటీల దరఖాస్తు ఫారమ్ బైట ఎవ్వరు తీసుకోవద్దు

**- ఏటూరునాగారం సర్పంచ్ ఈసం రామ్మూర్తి**




**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు జిల్లా ఏటూరు నాగారం గ్రామ ప్రజలకు తెలియజేయునది ప్రజా పాలనలో భాగంగా 6 గ్యారెంటీ లకు సంబధించిన ఫమ్ ఎక్కడ కూడా జిరాక్స్ సెంటర్లలో తీసుకోకూడదు గ్రామ ప్రజలందరికీ గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రతి ఒక్కరి ఇంటికి వచ్చి 6 గ్యారెంటీ ల ఫమ్ మీకు అందజేస్తారు మరియు ఏటూరు నాగారం గ్రామ పంచాయితీ లో గ్రామ సభ జరిగే తేది 2-01-2024 నుండి 4-01-2024 వరకు జరుగును అట్టి సమయములో మీకు మ సిబ్బంది అందిన ఫమ్ తీస్కొని గ్రామ సభ జరిగే సమయంలో సభ లో ఉన్న అధికారులకు ఇవ్వగలరు.

## ఘనంగా కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం

**- జెండా ఎగురవేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన జనం మెచ్చిన పేద ప్రజల ప్రజా ప్రభుత్వమని సుపరిపాలన అందిస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజల శ్రేయస్సు పురోగతి కోసం పని చేస్తుందని అన్నారు సత్యం, అహింస పోరాట మార్గాన్ని ఎంచుకుని ప్రజల ప్రయోజనాల కోసం నేను భాగమైనందుకు గర్వపడుతున్నానని అన్నారు.స్వతంత్ర ఉద్యమం ద్వారా భారతదేశం సాధించాలని స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా నెహ్రూ గాంధీ నుండి మొదలుకొని నేటి రాహుల్ గాంధీ వరకు దేశ సమగ్రతకు దేశ అభివృద్ధి ధ్యేయంగా సర్వ మతాల ఐక్యత కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు.దేశ వ్యతిరేక వాదుల నుండి దేశ సమగ్రతను దెబ్బతీయాలని ప్రయత్నం చేస్తున్న శక్తుల చేతిలో రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీలు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ అని అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలకోసం ప్రజలపక్షాన నిలిచేది కాంగ్రెస్ అని మూడు రంగుల జెండా పట్టిన ఎందరికో గుర్తింపు గౌరవం వచ్చిందని అన్నారు.పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మచ్చ సుమన్ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి బూర దేవేందర్ గౌడ్ మాజీ జడ్పీటిసి పాడి కల్పన ప్రతాప్ మాజీ ఎంపిపి పసుల రాంమూర్తి బొచ్చు రూపచందర్ మంద రాంచందర్ గుడెల్లి సదన్ కుమార్ కొలుగూరి రాజేశ్వరరావు ఏకు రవికుమార్ పబ్బా శ్రీనివాస్ బొచ్చు మోహన్ బొచ్చు కుమార్ మహరాజ్ జెరుపోతుల గోపి గొట్టె రమేష్, ఎండి అలీ, గడ్డం చిరంజీవి రమేష్ చరణ్ రాజ్ రాజేష్,కె కుమార్ పి శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ తీర్పు ఆనందదాయకం

**- ఐఎన్‌టియుసి గెలుపు అభివృద్ధికి మలుపు**

**- ఐఎన్టీయూసీ నాయకులు ఎండీ రజాక్**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** మీ తీర్పు ఆనందదాయకమని.. ఐఎన్టీయూసీ గెలుపు సింగరేణికి అభివృద్ధికి మలుపు అని ఐఎన్టీయూసీ నాయకులు ఏండి రజాక్ అన్నారు. సింగరేణి వ్యాప్తంగా జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ సంఘం ఆరు ఏరియాలలో విజయం విజయం సాధించడం పట్ల, కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్, ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి, ఆర్.జి త్రీలలో విజయకేతనం ఎగరవేయడంతో గురువారం నాయకులు ఎండి రజాక్ కార్మికులను ఉద్యోగస్తులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపుకు సహకరించిన రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణకి, ఆళ్ల మురళి, తూమ్ చౌదరి, నాగేంద్ర త్రివేది, త్యాగరాజన్, శంకర్ నాయక్, చీకటి కార్తిక్ కి రజాక్ తో పాటు కొత్తగూడెం ఏరియా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు కార్యకర్తలు ఉద్యోగులు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడప గడపకు ప్రత్యేక అధికారులతో ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకారణ..

**తెలంగాణ వీణ/ములుగు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు నేడు రోజునములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ములుగు జిల్లా కంతనపల్లి మరియు చింతగూడెం గ్రామములో ప్రజా పాలన అభయహస్తం 6 గ్యారంటీ ల దరఖాస్తు స్వీకారం కార్యక్రమాన్ని ప్రారంభించిన కన్నాయిగూడెం మండల జడ్పీటీసీ నామ కరం చందు గాంధీ మండల్ ఎంపీపీ జనగాం సమ్మక్క వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ మండల్ ఇంచార్జి జాడి రాంబాబు మండల్ ఎంపీడీఓ ఎపిడి స్పెషల్ ఆఫిసర్ ఎమ్మార్వో డిప్యూటీ ఎమ్మార్వో ఎయ్ ఈ సందర్భంగా మండల్ జడ్పీటీసీ గ మాట్లాడుతూప్రజాపాలన గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించాలి.డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణ.



దరఖాస్తుదారునికి రూపాయి ఖర్చు కాకుండా చర్యలు. ప్రతి రోజు రెండు షిఫ్టులలో ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ. మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలి. ప్రతి మండలంలో అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి దరఖాస్తుదారునికి 4 నుంచి 5 నిమిషాల సమయం కేటాయించాలి. దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు. ప్రజా పాలన కార్యక్రమంలో అధికారుల ది ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైంది. ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమం సర్పంచ్‌లు ఉప సర్పంచ్ లు గ్రామ కార్యదర్శిలు గ్రామ వార్డ్ మెంబెర్స్ ప్రజా ప్రతినిధులు అంగన్వాడీలు ఆశ వర్కర్స్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద, గోవిందరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా మరియు పాలడుగు వెంకటకృష్ణ గార్ల ఆధ్వర్యంలో 139వ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి ఇందిరమ్మ విగ్రహానికి పూలదండ వేసి కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగురవేశారు. ఈ సందర్భంగా 139 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గురించి చెప్పాలంటే ఈ రోజు సరిపోదు అని, ముఖ్యంగా 1884 లో ఒక బ్రిటిషర్ అయిన అలన్ ఆక్టావియాన్ హ్యూమ్ అనే వ్యక్తి దేశ ప్రయోజనాల కోసం ఇండియన్ నేషనల్ యూనియన్ గా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ 139 యేండ్ల నుండి భారత దేశం మీద ఇంత ప్రభావం చూపుతుంది అని ఎవరు అనుకోలేదు, ఇండియన్స్ అందరిని ఒక తాటి మీదకి తెచ్చి స్వాతంత్రం తెచ్చుకోవాలనే కాంక్షతో ఏర్పడ్డ ఈ కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 28 న దాదాబాయి నౌరోజీ చేతులమీదుగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ గా పేరు మార్చడం జరిగింది. అసలు ఏక ఛత్రాధిపత్యం వహించిన ఏకైక పార్టీ, స్వాతంత్ర్యం రాక ముందు బ్రిటిషర్ ల దగ్గరి నుండి స్వాతంత్ర్యం తీసుకు రావడానికి సరైన వేదిక లేక దిక్కు తోచని స్థితిలో ఆ సేతు హిమాచలాన్ని సైతం ఒక తాటి మీదకి తెచ్చి భారతీయుడి నర, నరాన ఉద్యమ స్ఫూర్తి తీసుకు వచ్చిన పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ, వందల సంవత్సరాల బానిస సంకెళ్లను తెంపి, ఓ మహోజ్వల ఘట్టానికి తెరలేపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఆరు దశకాల పాటు పోరాటం సాగించి భారత మాత నుదిటి మీద స్వాతంత్ర తిలకం దిద్దిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వాతంత్రం సిద్దించాక ఏడు దశాబ్దాలు నవ భారతానికి అడుగులు వేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అలా ఆవిర్భావం నుండి భారత దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, వందేమాతరం ఉద్యమం,సహాయ నిరాకరణ ఉద్యమాలతో బ్రిటిషర్స్ పై ఒత్తిడి



తెచ్చి 1947 లో స్వరాజ్యాన్ని సాధించి పెట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గోపాల కృష్ణ గోఖలే, బాలగంగాధర్ తిలక్ లతో రెండు బాగాలుగా విడిపోయిన కాంగ్రెస్ పార్టీ 1919 లో మహాత్ముడి రాకతో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టాక అందరిని ఒక తాటి మీదకి తెచ్చిన ఘనత మహాత్ముడికే చెందుతుంది. స్వాతంత్ర అనంతరం కూడా ఏడు దశాబ్దాలు నవ భారతాన్ని నిర్మించిన కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది మహానీయులను మనకు అందించింది. అసలు కాంగ్రెస్ పార్టీ లేకుండా దేశ చరిత్ర లేదు, అసలు కాంగ్రెస్ పార్టీ లేకుంటే రాజకీయమే లేదు అని కాంగ్రెస్ పార్టీని కొనియాడారు. అసలు భారత దేశ మహోజ్వల భవిష్యత్ కి బాటలు వేసింది. కాంగ్రెస్ పార్టీ నుండి తొలి ప్రధానిగా హస్తినలో త్రివర్ణ పతాకాన్ని ఎగరేసిన జవహర్ లాల్ నెహ్రూ తను కళలు కన్నా భారతావని నిర్మించడంలో సఫలమై భారత దేశ రాజకీయ చరిత్రను నెలకొల్పిన మహా ఘనుడు అని, ఇతను దేశానికి పంచ వర్ష ప్రణాళికలు, ఆనకట్టల నిర్మాణానికి పునాదులు వేసి దేశ భవిష్యత్ ని మరో అడుగు ముందుకు వేయించి ప్రపంచ శాంతికి కూడా బాటలు వేసాడు. 1947 లో



దేశ విభజన, కాశ్మీర్ యుద్ధం, 1962 లో చైనా యుద్ధం నెహ్రూ ధృడ సంకల్పాన్ని కించిత్తు కూడా కదిలించలేకపోయాయి. 17 ఏండ్లు పాలించిన నెహ్రూ అభినవ భారతాన్ని నిర్మించడంలో జాతికే మార్గదర్శకుడు అయ్యాడు అని కితాబిచ్చారు. ఇటువంటి గొప్ప చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో నేను ఉండి ప్రజా సేవ చేస్తున్నందుకు నాకు చాలా గర్వాంగా ఉన్నది అని అన్నారు. అలాగే ఎంతో మంది మహా, మహులు ఉన్న పార్టీలో నేను కూడా ఉండడం నా అదృష్టంగా భావిస్తున్న అని కాంగ్రెస్ పార్టీ ని కొనియాడారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ప్రభుత్వం చేపట్టి దేశానికి వెన్నుముక అయిన రైతన్నకు అండగా నిలబడి, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే మొదటి సంతకం ఆరు గ్యారంటీల ఫైల్ పైన పెట్టీ కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని మరోసారి నిరూపించారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్య సదుపాయం 10 లక్షలకు పెంచ గా, నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా మహాలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి మహిళకు 2500/- రూపాయలు, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా ద్వారా రైతులకు, కౌలు రైతులకు పెట్టుబడి సాయం, చేయూత పథకం ద్వారా వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు పెన్షన్ అందించడానికి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

## 1/70 యాక్ట్ రాక ముందు ఉన్న వాళ్ళందరికీ గిరిజన చట్టాలు అమలు చేయాల్సిందే

**- ఏజెన్సీ చట్టాలు రాకముందు ఇక్కడ ఉన్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం సర్వే చేయాలి**

**- నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని.**



తెలంగాణ వీణ/ములుగు: ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం ఏజెన్సీ లో 1/70 యాక్ట్ చట్టాలు ఈ ప్రాంతానికి గిరిజన చట్టాలు రాకముందు నుండి ఈ ప్రాంతంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ గిరిజన చట్టాలు అమలు చేయాలని నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ లో వలసవాదులను గుర్తించడానికి 1970 కంటే ముందు ఉన్న ఓటర్ లిస్ట్ ఆధారంగా మరియు ఎవరికైనా అప్పటి వారి భూమి శిస్తులు, పట్టాలు, సెటిల్మెంట్ పట్టాల ఆధారంగా కులాల వారీగా , వారి వారసత్వాల వారీగా గుర్తించి కమిటీ వేసి , ప్రభుత్వాలు సర్వే చేపట్టాలని, అందరికీ గిరిజన చట్టాలు అమలు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఇప్పుడున్న ఏజెన్సీ లో కొంతమంది గిరిజనేతరులు ఎలా వలస వచ్చారో, ఏజెన్సీ చట్టాలు వచ్చిన తర్వాత ఈ ప్రాంతంలోకి పక్క రాష్ట్రాల నుండి కొంతమంది గిరిజనులు కూడా వలస వచ్చిన వారు కూడా ఉన్నారని ప్రభుత్వానికి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వాలు సర్వే చేయాలి, 1/70 యాక్ట్ రాక ముందు ఉన్న వారికి గిరిజన చట్టాలు పూర్తిగా పుట్టిన ప్రాంతంలో భూమిపై భుక్తిపై హక్కులు కల్పిస్తూ ప్రకటన చేయాలి. చట్టాలు వచ్చిన తర్వాత వచ్చిన గిరిజనులకు, గిరిజనేతరులకు ప్రత్యేక హక్కులు కల్పిస్తూ వారి కోసం ప్రత్యేక చట్టం తీసుకు వచ్చి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వే జరిగి ఎవరి హక్కులు వారికి కల్పించే వరకు భారతదేశంలో ఎక్కడ అయిన నివసించే హక్కు , బ్రతికే హక్కు ఉందని అంటున్న ఈ ప్రభుత్వాలు, ఇప్పుడున్న రేషన్‌వార్డ్, ఆధార్‌కార్డ్ ఆధారంగా అందరికీ సమాన హక్కులు, అన్నింటి పై కల్పించాల్సి ఒదేనని , లేకుంటే ప్రజా ఉద్యమాలతో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలని గద్దె దించుతామని అన్నారు.

## కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ వీణ/ములుగు:** ఏఐసీసీ మహిళ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనల మేరకు నియోజకవర్గ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయుబ్ ఖాన్ గార్ల అధ్యక్షతనలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వాలిలాల ఎల్లయ్య, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్ గార్ల ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఘనమైనా వేడుకలు నిర్వహించి కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి కాంగ్రెస్ నాయకులు కేక్ కటింగ్ చేసి ఆనందాన్ని పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నా జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ 139 సంవత్సరాల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ కాంగ్రెస్ పార్టీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పరిపాలనలో అర్హులకు ఒక్క రేషన్ కార్డు అమలు చెయ్యలేదని , డబులు బెడ్ రూమ్ ఇండ్ల పంపిణి నిర్వహించలేదని నేడు కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ సందర్భంగా ప్రజలకు తెలియజేస్తున్నటువంటి విషయం కాంగ్రెస్ ప్రజా పాలన లో ప్రజల వద్దకే అధికారులు వచ్చి దరఖాస్తులు స్వీకరించి ప్రజల వద్దనే గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక అర్హులైన వారిని అక్కడే నిర్ణయించడం జరుగుతుందని, నేటి నుంచి మహాలక్ష్మి,రైతు భరోసా,గృహజ్యోతి, రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు ,చేయూత వంటి పథకాలకు దరఖాస్తు పక్రియ జనవరి 06వ తేది వరకు ప్రతి గ్రామ పంచాయతీలో నడుస్తుందని అర్హులైనా ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోగలరని మండల కాంగ్రెస్ పార్టీ తరుపున కోరుతున్నామని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే నెరవేర్చుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, బ్లాక్ నాయకులు,మండల నాయకులు,మండల అనుబంధ సంఘాల నాయకులు,గ్రామ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుస్తూ..

శుక్రవారం 29 డిసెంబర్ 2023





# మోసగాడిగా మారిన క్రికెటర్.. రిషబ్ పంత్ తో సహా అనేక మందికి టోపీ



లగ్జరీ లైఫ్‌కు అలవాటు పడిన ఓ క్రికెటర్, ఆటకు స్వస్తి చెప్పి, దొంగాటకు తెరతీశాడు. లగ్జరీ హొటళ్లలో ఉంటూ, బిల్లులు ఎగ్గొట్టడమే కాకుండా ప్రముఖ క్రికెటర్ రిషబ్ పంత్ కు సైతం 1.63 కోట్ల రూపాయలకు టోపీ వేశాడు. చివరకు హాంకాంగ్ కు పారిపోతుండగా పోలీసులు అతని ఆట కట్టించారు.అతని పేరు మృణాంక్ సింగ్. వయసు పాతికేళ్లు. గతంలో ఢిల్లీ జట్టు తరపున అండర్ 19 క్రికెట్ ఆడిన అనుభవం ఉంది. ఆ తర్వాత క్రికెట్ కు గుడ్ బై చెప్పి, మోసాలకు పాల్పడటం మొదలు పెట్టాడు. కొంతకాలం క్రితం ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో దిగిన మృణాంక్, వారం రోజుల పాటు హొటల్లో ఉన్నాడు. ఐదున్నర లక్షల బిల్లును చేతిలో పెట్టేసరికి, తనను స్పాన్సర్ చేస్తున్న ప్రముఖ సంస్థ ఆడిదాస్ ఆ బిల్లును చెల్లిస్తుందని చెప్పి జారుకున్నాడు. తర్వాత మృణాంక్ మోసగాడని తెలిసి, హొటల్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది.రెండేళ్ల క్రితం క్రికెటర్ రిషబ్ పంత్ కు కూడా మృణాంక్ టోపీ వేశాడు. తాను ఖరీదైన ఉత్పత్తులను విక్రయిస్తూంటానని నమ్మించి పంత్ నుంచి 1.63 కోట్ల రూపాయలు వసూలు చేసి మాయమయ్యాడు. దీనిపై పంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.పోలీసులు మృణాంక్ తల్లిదండ్రులను సంప్రదిస్తే, తమ కొడుకుతో తాము తెగదెంపులు చేసుకున్నట్లు చెప్పారు. డిసెంబర్ 25న మృణాంక్ ను ఢిల్లీలోని ఇందిరాగాంధీ విమానాశ్రయంలో పోలీసులు పట్టుకున్నారు. అప్పుడు కూడా తాను కర్ణాటకకు చెందిన అడిషనల్ డీజీపీనని, తన పేరు అలోక్ కుమార్ అనీ చెప్పి తప్పించుకోబోయాడు. కానీ పోలీసులకు మృణాంక్ గురించి బాగా తెలిసి ఉండటంతో అతని ఆట కట్టించారు.

# తొలి టెస్టులో అక్కడే తప్పిదం జరిగింది: రవి శాస్త్రి

**సెంచూరియన్:** భారత్–దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న తొలి టెస్టుపై టీమిండియా మాజీ కోచ్ రవి శాస్త్రి స్పందించారు. సౌతాఫ్రికా జట్టును త్వరగా ఆలౌట్ చేస్తే బాగుండేదన్నారు. రోహిత్ శర్మ పేస్ బౌలర్లను మంచి ఉపయోగించుకోలేదని చురకలంటించారు. సిరాజ్, బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నప్పుడు కొత్త బౌలర్లను ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. రెండో రోజు బ్రేక్ సమయానికి సఫారీలు ఒక వికెట్ కోల్పోయి 49 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు. రెండో సెషన్ ప్రారంభం కాగానే ప్రసిద్ధ కృష్ణ, శార్దూల్ ఠాకూర్‌తో బౌలింగ్ చేయించడం సరికాదన్నారు.ఓపెనింగ్ స్పెల్‌తోనే



బౌలింగ్ చేయించాలని సూచించారు. తాను కోచ్‌గా ఉన్నప్పుడు చాలా సార్లు అలానే చేశానని రవి వివరించారు. రెండో సెషన్‌లో చేసిన అతిపెద్ద పొరపాటు ఇదేనని చెప్పారు. రెండో సెషన్‌లో బుమ్రా, సిరాజ్‌ను తప్పించి మరో ఇద్దరు బౌలర్లతో బౌలింగ్ చేయించడంతోనే తప్పు జరిగిందని టీమిండియా మాజీ ఆటగాడు మంజ్రేకర్ తెలిపారు. బ్రేక్ సమయంలో రాహుల్ ద్రావిడ్, రోహిత్ శర్మ మాట్లాడుకునే ఇలా చేసి ఉంటారని చెప్పారు. బుమ్రాకు విశ్రాంతి ఇచ్చి మరో బౌలర్‌తో రోహిత్ బౌలింగ్ చేయించాడని సౌతాఫ్రికా మాజీ పేసర్ వెర్నాన్ ఫిలాండర్ మద్దతు పలికాడు. లంచ్ తరువాత సఫారీ బ్యాట్స్‌మెన్లు 42 పరుగులు పిండుకొని ఇన్నింగ్స్‌కు మంచి రూపం తీసుకొచ్చారని కొనియాడారు.

# ఇన్‌స్టా పిక్స్‌తో గ్లామర్ షో.. బ్లాక్ సారీలో సారా టెండూల్కర్ జిగేల్



**ముంబై:** క్రికెట్ సచిన్ టెండూల్కర్ కూతురు సారా టెండూల్కర్ కొత్త లుక్‌లో కేక పుట్టిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ స్టేటస్‌లో ఆమె పోస్టు చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. బ్లాక్ లెహంగా సారీలో సారా స్టన్నింగ్ లుక్‌తో అదరగొడుతోంది. స్లీవ్‌లెస్ బ్లౌజ్‌లో సారా తన అందాలను ప్రదర్శించింది. క్రిస్మస్ వేడుకల్లో తన ఫ్రెండ్స్‌తో పాల్గొన్న ఆ బ్యూటీ ఇప్పుడు సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.సారా ధరించిన బ్లాక్ సారీని జేడ్ ఎంకే కంపెనీ డిజైన్ చేసింది. ఫ్రెండ్స్‌తో పార్టీలో ఆమె ఫోటోలకు స్టయిలిస్ ఫోజులిచ్చింది. ఫోటోషూట్ కోసం తన కురులను ఓ బన్‌లా అలంకరించుకున్నది. డైమెండ్ చెవి రింగులు, బ్రేస్‌లెట్స్‌ను సారా వేసుకున్నది. ఇక మేకప్‌లోనూ సారా స్పెషల్‌గా కనిపించింది. రోజ్ గోల్డ్ ఐస్, పింక్ లిప్స్‌తో సారా అట్రాక్టివ్‌గా కనిపిస్తోంది.బ్యాక్‌లెస్ బ్లౌజ్ వేసుకున్న సారా.. అభిమానుల్ని థ్రిల్ చేస్తోంది. బాలీవుడ్ నటి స్టయిల్‌లో ఆమె దివా అవతారంతో అందర్నీ మెస్మరైజ్ చేసింది. బ్లాక్ కలర్ సారీని కట్టుకోవడంతో ఆమెను ఓ ఫ్యాషన్ ఐకాన్‌గా చిత్రీకరిస్తున్నారు. ఇన్‌స్టాలో పోస్టు చేసిన గ్లామర్ ఫోటోలకు లైక్‌లు వేలల్లో వచ్చేస్తున్నాయి. చాలా కూల్ స్టయిల్స్‌తో సారా తన మోడలింగ్ స్కిల్స్‌ను తాజా ఫోటోల్లో చూపించింది. ఇన్‌స్టాలో సారాకు 60 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు.

# ఆస్ట్రేలియా మహిళల విజయం

**ముంబై:** భారత్‌తో గురువారం జరిగిన మహిళల తొలి వన్డేలో ఆస్ట్రేలియా ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 282 పరుగులు చేసింది. తర్వాత లక్షఛేదనకు దిగిన ఆస్ట్రేలియా మహిళా టీమ్ 46.3 ఓవర్లలోనే కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. భారీ లక్షంతో బ్యాటింగ్ చేపట్టిన ఆస్ట్రేలియాకు తొలి ఓవర్‌లోనే షాక్ తగిలింది. ఓపెనర్‌గా దిగిన కెప్టెన్ అలీసా హీలీ ఖాతా తెరవకుండానే వెనుదిరిగింది. అయితే వన్‌డౌన్‌లో వచ్చిన ఎలిసె పేరితో కలిసి మరో ఓపెనర్ లిచ్‌ఫీల్డ్ ఇన్నింగ్స్‌ను కుదుట పరిచింది. ఇద్దరు భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ జట్టును లక్షం దిశగా నడిపించారు. ఈ జోడీని విడగొట్టేందుకు ఆతిథ్య జట్టు బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించేదు. ఇద్దరు దూకుడుగా ఆడుతూ స్కోరును పరిగెత్తించారు. చెలరేగి ఆడిన పేరి 72 బంతుల్లోనే 9 ఫోర్లు, రెండు సిక్సర్లతో 75 పరుగులు చేసి వెనుదిరిగింది.ఈ క్రమంలో రెండో వికెట్‌కు 148 పరుగుల భాగస్వామ్యంలో పాలుపంచుకుంది. ఆ వెంటనే లిచ్‌ఫీల్డ్ కూడా పెవిలియన్ చేరింది. కీలక ఇన్నింగ్స్ ఆడిన లిచ్‌ఫీల్డ్ 8 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 78 పరుగులు చేసింది. ఆ తర్వాత జట్టును ముందుకు తీసుకెళ్లే బాధ్యతను బేథ్ మూనీ, తహిలా మెక్‌గ్రాత్ తమపై వేసుకున్నారు. మూనీ 4 ఫోర్లతో 42 పరుగులు చేసింది. ఇక ధాటిగా ఆడిన మెక్‌గ్రాత్ 55 బంతుల్లోనే 11 ఫోర్లతో 68 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. దీంతో ఆస్ట్రేలియా ఘన విజయాన్ని అందుకుంది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియాను జెమీమా రోడ్రిగ్స్, పూజా వస్త్రాకర్ ఆదుకున్నారు. ధాటిగా ఆడిన రోడ్రిగ్స్ 7 ఫోర్లతో 52 పరుగులు చేసింది. మరోవైపు విధ్వంసక ఇన్నింగ్స్‌తో అలరించిన పూజా వస్త్రాకర్ 46 బంతుల్లోనే ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 62 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. ఓపెనర్ యస్తిక భాటియా (49) కూడా తనవంతు పాత్ర పోషించింది.



# సఫారీ చేతిలో టీమిండియా చిత్తు..



**సెంచూరియన్:** సౌతాఫ్రికాతో జరిగిన మొదటి టెస్టులో టీమిండియా ఘోర పరాజయం చవిచూసింది. ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో సౌతాఫ్రికా రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 10 ఆధిక్యాన్ని అందుకుంది. బాక్సింగ్‌డే టెస్టు మూడు రోజుల్లోనే ముగియడం విశేషం. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 108.4 ఓవర్లలో 408 పరుగులకు ఆలౌటైంది. తర్వాత భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ చేపట్టిన టీమిండియా ప్రత్యర్థి బౌలర్ల ధాటికి తట్టుకోలేక 34.1 ఓవర్లలో 131 పరుగులకే కుప్పకూలింది. 163 పరుగుల లోటుతో ఇన్నింగ్స్ చేపట్టిన భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్‌గా దిగిన కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి విఫలమయ్యాడు. 8 బంతులను ఎదుర్కొన్న రోహిత్ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. ఆ వెంటనే మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా ఔటయ్యాడు. జైస్వాల్ ఐదు పరుగులు మాత్రమే చేశాడు. దీంతో భారత్ 13 పరుగులకే ఓపెనర్ల వికెట్లను కోల్పోయింది.ఈ దశలో ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లి తనపై వేసుకున్నాడు. అతనికి శుభ్‌మన్ గిల్ అండగా నిలిచాడు. ఇద్దరు సమన్వయంతో ఆడుతూ స్కోరును ముందుకు నడిపించారు. అయితే 37 బంతుల్లో ఆరు ఫోర్లతో 26 పరుగులు చేసిన శుభ్‌మన్‌ను మార్కొ జాన్సన్ వెనక్కి పంపాడు. ఆ తర్వాత భారత్ మళ్లీ కోలుకోలేక పోయింది. జట్టును ఆదుకుంటాడని భావించిన శ్రేయస్ అయ్యర్ ఆరు పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో జట్టుకు అండగా నిలిచిన రాహుల్ ఈసారి నిరాశ పరిచాడు. రాహుల్ 4 పరుగులు మాత్రమే చేసి వెనుదిరిగాడు. రవిచంద్రన్ అశ్విన్ ఖాతా తెరవడంలో విఫలమయ్యాడు. అతను సున్నాకే ఇంటిదారి పట్టాడు. శార్దూల్ ఠాకూర్ (0), బుమ్రా (0), సిరాజ్ (4) పరుగులు చేసి ఔటయ్యారు.

## కోహ్లి ఒంటరి పోరాటం..

ఒకవైపు వికెట్లు పడుతున్నా స్టార్ ఆటగాడు కోహ్లి ఒంటరి పోరాటం చేశాడు. ప్రత్యర్థి జట్టు బౌలర్లపై ఎదురుదాడి చేస్తూ ముందుకు సాగాడు. తీవ్ర ఒత్తిడిని సయితం తట్టుకుంటూ కోహ్లి చిరస్మరణీయ ఇన్నింగ్స్‌ను ఆడాడు. అయితే అతనికి అండగా నిలిచే ఆటగాళ్లు లేకుండా పోయారు. అసాధారణ బ్యాటింగ్‌తో అలరించిన కోహ్లి 82 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 76 పరుగులు చేసి చివరి వికెట్ రూపంలో పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ ఇన్నింగ్స్ 131 పరుగుల వద్దే ముగిసింది. సౌతాఫ్రికా బౌలర్లలో నండ్రి బర్గర్ నాలుగు, జాన్సన్ మూడు, రబడా మూడు వికెట్లు తీశారు. అంతకుముందు 256/5 ఓవర్‌నైట్ స్కోరుతో గురువారం మూడో రోజు బ్యాటింగ్ చేపట్టిన సౌతాఫ్రికా 408 పరుగులకు ఆలౌటైంది. చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన ఎల్గర్ 28 ఫోర్లతో 185 పరుగులు చేసి ఔటయ్యాడు. మరోవైపు కీలక ఇన్నింగ్స్‌తో అలరించిన జాన్సన్ 11 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 84 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో బుమ్రా నాలుగు, సిరాజ్ రెండు వికెట్లు తీశారు. కాగా, టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 245 పరుగులు చేసింది.

# ఇంత హెయిర్ మెయిన్‌టెయిన్ చేయడం అంత ఈజీ కాదు.. కానీ, ఫ్యాన్స్ కోసం.. : ధోనీ



టీమ్ ఇండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు సారథి మహేంద్ర సింగ్ ధోనీ గురించి ప్రత్యేక పరిచం అక్కర్లేదు. తన ఆటతీరుతో పాటు సింప్లిసిటీతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల్ని సొంతం చేసుకున్నాడు. ఆయన ఫ్యాన్ ఫాలోయింగ్ వేరే లెవల్ అని చెప్పొచ్చు. ఇక ధోనీ హెయిర్ స్టైల్ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ధోనీ ఎప్పుడూ డిఫరెంట్ హెయిర్ స్టైల్స్‌తో అభిమానుల్ని ఖుషీ చేస్తుంటాడు.తాజాగా ధోనీ కొత్త హెయిర్ స్టైల్‌తో దర్శనమిస్తున్న విషయం తెలిసిందే. చాలా స్టైలిష్ లుక్‌తో అట్రాక్ట్ చేస్తున్నాడు. కొత్త తరహా హెయిర్ స్టైల్‌తో డిఫరెంట్‌గా కనిపిస్తున్నాడు. కెరీర్ ఆరంభంలో టార్జన్ తరహా హెయిర్ స్టైల్‌తో కిక్ ఇచ్చిన ధోనీ, మళ్లీ ఇప్పుడు దాదాపు అలాంటి హెయిర్ స్టైల్‌తో దర్శనమిస్తున్నాడు. ఓ యాడ్ షూట్ కోసం ధోనీ తన తల వెంట్రుకల్ని పెంచేశాడు. అయితే, తన హెయిర్ స్టైల్స్ వల్ల కలిగే ఇబ్బందుల గురించి మిస్టర్ కూల్ తాజాగా వివరించాడు.ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ధోనీ తన హెయిర్‌స్టైల్ గురించి మాట్లాడుతూ.. 'ఫ్యాన్స్ ఇష్టపడుతున్నారని లాంగ్ హెయిర్ పెంచుకుంటున్నా. అయితే యాడ్స్ షూటింగ్ కోసం రెడీ అవ్వడానికి లాంగ్ హెయిర్ వల్ల ఆలస్యం అవుతోంది. గతంలో 20 నిమిషాల్లో మేకప్ పూర్తి అయ్యేది. కానీ ఇప్పుడు రెడీ అవ్వడానికి గంట అయిదు నిమిషాల నుంచి గంట పది నిమిషాల వరకు సమయం పడుతోంది. మేకప్ కోసం అంతసేపు కుర్చీలో కూర్చొని ఉండటం బోరింగ్‌గా అనిపిస్తోంది. కానీ నా ఫ్యాన్స్ అందరూ హెయిర్ స్టైల్ బాగుందని చెబుతున్నారు. ఇంత హెయిర్ మెయిన్‌టెయిన్ చేయడం అంత ఈజీ కాదు. ఫ్యాన్స్ కోసం మరి కొంతకాలం ఇలానే ఉంచడానికి ప్రయత్నిస్తా. ఏదో ఒక మంచి రోజు చూసి కట్ చేస్తా' అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ధోనీ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.మైదానంలో తన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్న ధోనీ.. ప్రస్తుతం క్రికెట్‌కు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. కేవలం ఐపీఎల్ సీజన్‌లో మాత్రమే ఆడుతున్నాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో ధోనీ నిత్యం సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటున్నాడు.

## డిఎండికె అధినేత విజయ్‌కాంత్ కన్నుమూత



**హైదరాబాద్:** డిఎండికె అధినేత, నటుడు విజయ్‌కాంత్ కన్నుమూశారు. చెన్నైలోని మియాట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ విజయ్‌కాంత్ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారని అధికారికంగా తమిళనాడు ఆరోగ్య శాఖ సెక్రటరీ ప్రకటించారు. మియాట్ ఆస్పత్రికి పార్టీకార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. విజయ్ ఇంటికి భారీగా అభిమానులు చేరుకుంటున్నారు. 1952 ఆగస్ట్ 25న మధురైలో ఆయన జన్మించారు. విజయ్ తొలి సినిమా ఇనిక్కుమ్ ఇళమై. 2005 సెప్టెంబర్ 14న డిఎండికెను ఆయన స్థాపించారు. 2006, 2011 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు.యాక్షన్ హీరోగా విజయ్ కాంత్‌ను ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. విజయ్‌కాంత్ అసలు పేరు నారాయణన్ విజయరాజ్ అళగర్‌స్వామి. 150కి పైగా చిత్రాల్లో ఆయన నటించి అభిమానులను మెప్పించారు. 27 ఏళ్ల వయస్సులో సినీ రంగ ప్రవేశం చేసి 2015వరు నటించారు. 1984లో ఆయన నటించిన 18 సినిమాలు విడుదల కావడం విశేషం. విజయ్‌కాంత్ నటించిన ఆఖరి చిత్రం సగప్తం 2015లో విడుదల చేశారు. 20కి పైగా పోలీస్‌కథల్లోనే నటించి ప్రేక్షకులను అలరించారు. తన 100వ చిత్రం కెప్టెన్ ప్రభాకర్ విజయం తరువాత కెప్టెన్‌గా అభిమానులు ముద్దుగా పిలుచుకున్నారు. తన కెరీలో తమిళ చిత్రాలే తప్ప ఇతర భాషల్లో కూడా నటించారు. ఆయన సినిమాలు తెలుగు, హిందీలో డబ్ అయి మంచి విజయాలు సాధించాయి. విరుధగిరి అనే చిత్రానికి ఆయన దర్శకత్వం వహించారు. వల్లారసు, నరసింహ, సగప్తం చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించారు.

## వివాదాలు చేస్తున్నది టిడిపి వాళ్లు.. నేను కాదు: ఆర్‌జివి



అమరావతి: వ్యూహం సినిమాతో వివాదం సృష్టించడంలేదని రామ్‌గోపాల్ వర్మ తెలిపారు. వివాదాలు చేస్తుంది టిడిపోళ్లు అని మండిపడ్డారు. కొలికిపూడి శ్రీనివాస్‌పై దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదుపై డిజిపి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ప్రొసీజర్ ఫాలో అయ్యి చర్యలు తీసుకుంటామని, వ్యూహం సినిమాలో ఏదో చూపిస్తున్నారని కంగారుపడుతున్నారని, తనకు తెలిసిన విష యాలను సినిమాగా తీశానని, టిడిపోళ్లు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని చురకలంటించారు. మీరు తప్పు చేయ నప్పుడు భయం ఎందుకు అని నిలదీశారు. వాళ్లకు వాళ్లే ఏదో ఊహించుకుంటున్నారని ఆర్‌జివి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 'డెవిల్'ను నవీన్ సరిగ్గా హ్యాండిల్ చేయలేకపోయాడు: అభిషేక్ నామా



కల్యాణ్ రామ్ హీరోగా నటించిన డెవిల్ సినిమాపై నెలకొన్న వివాదంపై ఆ చిత్ర నిర్మాత, దర్శకుడు అభిషేక్ నామా క్లారిటీ ఇచ్చారు. నవీన్ మేడారం చిత్రాన్ని సరిగ్గా హ్యాండిల్ చేయలేకపోయాడని, దాంతో తానే దర్శకత్వ బాధ్యతలను కూడా చేపట్టవలసి వచ్చిందని అభిషేక్ స్పష్టం చేశారు.ఈ చిత్రానికి తానే దర్శకుడిననీ, అయితే తనకు క్రెడిట్ ఇవ్వకపోవడం బాధగా ఉందనీ నవీన్ మేడారం పేర్కొన్న సంగతి తెలిసిందే. నవీన్ వ్యాఖ్యలపై అభిషేక్ నామా ఓ వెబ్ సైట్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పై వివరణ ఇచ్చారు. డెవిల్ మూవీ శుక్రవారం రిలీజ్ అవుతోంది. సంయుక్త కథానాయికగా నటించారు.

# వెంకటేష్ తో కలిసి నటిస్తా: చిరంజీవి

**హైదరాబాద్:** విక్టరీ వెంకటేష్ నటించిన మల్లీశ్వరి సినిమా అంటే తనకెంతో ఇష్టమని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. వెంకీతో తనకు 40 ఏళ్ల అనుబంధం ఉందని, 1983లో సురేష్ ప్రొడక్షన్స్‌లో సంఘర్షణ అనే సినిమాలో తాను నటించానని చెప్పారు. అప్పుడే సురేష్ బాబు నిర్మాణ రంగంలో శిక్షణ పొందుతున్నారని గుర్తు చేశారు. వెంకటేష్ నటించిన 75వ చిత్రం సైంధవ్ సినిమా జనవరి 13న విడుదల కానుంది. వెంకీ 75 కలియుగ పాండవులు -సైంధవ్ పేరుతో హైదరాబాద్‌లో వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి ప్రసంగించారు.అప్పుడే రామానాయుడు మరో కుమారుడు ఉన్నాడని తెలిసిందని, ఎలా ఉంటాడని అడిగానని, పర్లేదు బాగానే ఉంటాడని అక్కడి నుంచి సమాధానం వచ్చింది, అందగాడు వెంకటేష్‌ను చూశానని, వెంకటేష్ హీరోగా వస్తే మన పరిస్థితి ఏంటి టెన్షన్ పట్టుకుందని, కానీ వెంకటేష్ సినిమాలపై ఆసక్తి లేదని తెలియగానే ఊపిరి పీల్చుకున్నానని వివరించారు. మరో రెండేళ్ల తరువాత సినిమా రంగంలోకి వెంకటేష్ ప్రవేశించారని, అప్పటి నుంచి ఇద్దరు కలిసి మెలిసి మిత్రులుగా ఉన్నామని చెప్పారు. అవసరమైతే వెంకటేష్‌తో కలిసి నటించడానికి సిద్ధంగా ఉన్నానని చిరు పేర్కొన్నారు. వెంకీ కెరీర్‌తో పాటు




వ్యక్తిగత జీవితాన్ని అందంగా నిర్మించుకున్నారని ప్రశంసించారు. సురేష్ బాబు లాంటి అన్నయ్య ఉండడంతోనే ఇది సాధ్యమైందని కొనియాడారు. ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మానసిక ఆనందాన్ని ఇచ్చే వేడుక ఇది మనస్ఫూర్తిగా చెప్పారు.

## 6 రోజుల్లోనే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా ప్రభాస్ సలార్..



గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటించిన భారీ యాక్షన్ థ్రిల్లర్ సలార్. కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 22న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. ఈ చిత్రంలో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించిన ఈ మూవీ ఫస్ట్ డే నుంచి కలెక్షన్ల విషయంలో ఏ మాత్రం తగ్గేదేలే అనే ఫార్ములాను అప్లై చేస్తున్నాడు ప్రభాస్. తాజాగా సలార్ కలెక్షన్లకు సంబంధించిన అప్డేట్ బయటకు వచ్చింది.సలార్ గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.500 కోట్ల క్లబ్‌లోకి ఎంటరైంది. ఈ అఛీవ్‌మెంట్ కేవలం 6 రోజుల్లోనే సాధించడం విశేషం. క్రిస్మస్ హాలీడే సీజన్ సినిమాకు బాగా కలిసొచ్చిందంటున్నారు ట్రేడ్ పండితులు. సలార్ రానున్న రోజుల్లో మరిన్ని వసూళ్లు రాబడుతుందని ధీమా ఉన్నారు మేకర్స్. ఈ సినిమా నుంచి వినరా వీడియో సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. కన్నడ, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో కూడా పాటను విడుదల చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది.సలార్‌లో జగపతి బాబు రాజమన్నార్ పాత్రలో నటించగా.. మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్ర పోషించాడు. బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. సలార్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాత ఓటీటీలో సందడి చేయనుంది.

# మహిళతో విశాల్ వీడియో వైరల్.. క్షమించమన్న హీరో



న్యూయార్క్‌లో మహిళతో ప్రముఖ నటుడు విశాల్ ఉన్న వీడియో నిన్న ఇంటర్నెట్‌లో ప్రత్యక్షమైంది. ఇది వీక్షకులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఏది ఏమైనప్పటికీ వీడియో నెట్టింట్లో వైరల్ కావడంతో విశాల్ పై రకరకాల కామెంట్స్ వస్తున్నాయి. సినిమా ప్రమోషన్స్ కోసం ఇలాంటి పనులు చేస్తారా అంటూ విమర్శలు వస్తున్నాయి. దీనిపై తాజాగా స్పందించారు విశాల్.అందరూ నన్ను క్షమించండి. వైరల్ అవుతున్న వీడియో గురించి నిజాన్ని వెల్లడించడానికి ఇది సమయం అని నేను అనుకుంటున్నాను. సరే, లొకేషన్ పరంగా ఇది నిజం, అవును నేను న్యూయార్క్‌లో ఉన్నాను. నా ఒత్తిడిని తగ్గించుకోడానికి, సంవత్సరం అంత పడిన కష్టాన్ని మర్చిపోవడానికి కజిన్స్ తో కలిసి తరుచూ న్యూయార్క్ కు వెళుంటామని విశాల్ వెల్లడించారు.ఆ వీడియోలో మొహం కనబడకుండా దాచుకున్నానంటే అదొక ప్రాంక్. క్రిస్మస్ రోజు నాతో సరదాగా మా కజిన్స్ అందరూ ప్రాంక్ వీడియా చేశారన్నారు. నన్ను ఆటపట్టించడం కోసం చేశారంతే. అలా చేయాలని నాతో చెప్పి వీడియో తీసి దాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేశారని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా దానిపై వస్తున్న ఊహాగానాలకు తెరపడిందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. కొంతమంది ఆ వీడియోను చూసి నన్ను టార్గెట్ చేసి మట్లాడుతున్నారు, కానీ నేను ఎవరినీ ద్వేషించాలని అనుకోవడం లేదంటూ విశాల్ తన పోస్టులో పేర్కొన్నాడు.

## యానిమల్ చూశాక టాలీవుడ్ డైరెక్టర్లు షాక్..

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ టైటిల్ రోల్ పోషించిన చిత్రం యానిమల్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కన్నడ బ్యూటీ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషించగా.. తృప్తి డిమ్రి మరో కీ రోల్‌లో నటించింది. డిసెంబర్ 1న హిందీతోపాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన యానిమల్ తొలి రోజు నుంచి నేటి వరకు సక్సెస్‌ఫుల్‌గా స్క్రీనింగ్ అవుతూ నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తోంది.ప్రేక్షకులు మాత్రమే కాదు.. పలువురు టాలీవుడ్ డైరెక్టర్లు కూడా యానిమల్ తెరకెక్కించిన విధానం చూసి షాకయ్యారు. సందీప్ రెడ్డి వంగా ఫిల్మ్ మేకింగ్ స్టైల్‌కు డైరెక్టర్లు ఫిదా అయిపోతున్నారు. తాజా చిట్‌చాట్‌లో డైరెక్టర్ గోపీచంద్ మలినేని మాట్లాడుతూ.. యానిమల్ చూసిన తర్వాత తాము షాకయ్యామన్నాడు. సినిమా చూసిన తర్వాత రాత్రంతా నిద్రపోలేదని, సందీప్ ఇంత క్రూరమైన, కఠినమైన మార్గంలో సినిమాను ఎలా తీయగలిగాడోనని ఆశ్చర్యమేస్తుందన్నాడు. యానిమల్ చూశాక కమర్షియల్ సినిమాల మేకింగ్ విషయంలో చాలా అయోమయంలో పడ్డానని డైరెక్టర్ అనిల్ రావిపూడి అన్నాడు. సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ స్కిల్స్ నుంచి చాలా సూక్ష్మ విషయాలను నేర్చుకున్నానని, యానిమల్‌ను చాలా సార్లు చూసి



ఈ అంశాలను గమనించానని డైరెక్టర్ వేణు యెల్దంది చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో తెరకెక్కిన యానిమల్ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు. యానిమల్ పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, ట్రైలర్.. ఇలా ప్రతీ ఒక్కటి సినిమాపై బజ్ క్రియేట్ చేశాయి. ఈ మూవీలో బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రలు పోషించారు. యానిమల్ చిత్రాన్ని భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్, మురద్ ఖేతని నిర్మించారు.


## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
S9 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written